వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 26, జూన్ 2024 | 16 పేజీలు


# రైతుల అభ్యున్నతి కోసమే రైతు నేస్తం కార్యక్రమం

2 పేజీలో

జిల్లా కలెక్టర్ డా.సత్యశారదా





ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

రైతుల అభ్యున్నతి కోసం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. మంగళవారం

# ఎట్టకేలకు అక్రమ దందాపై స్పందించిన అధికార యంత్రాంగం



9లో



**గుబులు పడుతున్న అక్రమార్కులు**

**హెచ్చరికలకే పరిమితమవుతున్నారని అనుమానాలు**

**విడ్డూరంగా డీఎస్‌వో వివరణ**

**వెల్లువెత్తుతున్న విమర్శలు**

ములుగుక్రైం, ప్రభాతవార్త :

ఏటూరునాగారం మండలంలోని కొన్ని ఆయిల్ బంకులకు చెందిన యజమానులు మొబైల్ ట్యాంకర్లు పెట్టి అక్రమ వ్యాపారం చేస్తున్న ఉదాంతంపై ఎట్టకేలకు పౌర సరఫరాల శాఖ అధికారులు స్పందించారు.

ఈ అక్రమ వ్యాపారంపై ప్రభాతవార్త ప్రచురించిన ప్రత్యేక కథనానికి అధికారులు స్పందించారు. అయితే ఆయా ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేసిన అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకుండా హెచ్చరిక చేసి వదిలేయడం చర్చనీయాంశమైంది వార్త కథనంపై వివరణ ఇచ్చిన డీఎస్‌వో మొబైల్ డిజీల్, పెట్రోల్ ట్యాంకర్లకు తాము ఎటువంటి అనుమతులు ఇవ్వలేదని చెబుతూనే అటువంటివి నడుస్తున్నట్లు తమ దృష్టికి రాలేదని ఎవరి దృష్టికైనా వస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. మోరోపక్క మొబైల్ ట్యాంకర్లకు డీఎస్‌వో

# ఓరుగల్లు నగరంపై సీఎం 'నజర్'

వివరాలు 2లో..



ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

తెలంగాణ రాష్ట్ర రాజదాని హైదరాబాద్ తర్వాత రెండో రాజదానిగా పిలువ బడుతున్న చారిత్రాత్మకమైన ఓరుగల్లు నగర ప్రజలు గత పది సంవత్సరాలుగా పలు సమస్యలతో సతమతమవుతున్న సంఘటనలు కోకొల్లలు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఓరుగల్లు నగర ట్రైసిటిలోని వరంగల్, హన్మకొండ, కాజిపేట ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోక పోగా పల్లెల నుండి వరంగల్ పట్టణానికి వలుస వచ్చిన కూడు, గూడు లేని దినసరి కూలీలు రోజువారి పనుల కోసం నగరంలో స్థిరపడ్డారు. రోజు రోజుకు ఓరుగల్లు నగరం జనాలతో విస్తరిస్తున్నప్పటికి అభివృద్ధిలో మాత్రం ఆమడ దూరంలో ఉందని చెప్పనక్కర్లేదు. గత పాలకులు రెండు పర్యాయాలు నగరాన్ని డల్లాసు సింగపూర్‌గా మారుస్తామని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు మంజూరి చేస్తామని గూడు లేని నిరుపేదలకు నివేశ స్థలాలు ఇస్తామని, అండర్ డ్రైనేజి నిర్మిస్తామని, భారీ వర్షాలకు నగరం నీట మునగకుండా శాశ్వత చర్యలు చేపడుతామని నాలాలపై నిర్మించిన అక్రమ కట్టడాలను తొలగిస్తామని చెప్పిన నగరానికి ఇచ్చిన హామీలు నిలబెట్టుకోలేక పోయారన్న విమర్శలు నగర ప్రజల్లో మెండుగా ఉన్నాయి. కాగా ప్రజలు రాష్ట్రంలో మార్పు కోరుకొని కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన విషయం విధీనీమే అధికారం చేపట్టి ఆరు నెలల తర్వాత ఈ నెల 28న రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్‌రెడ్డి ఈ నెల

**ఈ నెల 28న సీఎం రేవంత్‌రెడ్డి రాక**

**నగర సమస్యలు తీరేనా..**

**అండర్ డ్రేనేజీ అయ్యేనా..?**

**డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిరుపేదలకు నివేశన స్థలాలు దక్కేనా..!**

# గుట్కా దందా మానని సాంబశివ కిరాణం

**రూ.లక్షా 78 వేల గుట్కాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**ప్రజల ప్రాణాలతో చెలగాటం**

**గతంలో ఎన్నోసార్లు కేసుల పాలు అయినా తీరు మార్చుకోని యజమాని**

**కిరాణం షాపు ముసుగులో గుట్కా దందా**

15లో

ములుగు, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రంలోని సాంబశివ కిరాణం యజమాని హోల్ సేల్ కిరాణం దుకాణం పేరున గుట్కా దందా చేస్తున్నాడు. గతంలో










# మన్యంలో ప్రబలుతున్న వ్యాధులు

### -ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని వేడుకోలు
### -తాడ్వాయి ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో వైద్యపరీక్షలు
### -అలుపెరగని అప్పయ్య వైద్యం

*మేడారం, ప్రభాతవార్త :*

ఈ అడవి బిడ్డల కష్టాలు ఎన్నాళ్ళకు తీరేనో అని గొత్తికోయ గిరిజనులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. హన్మకొండ నుంచి మంగపేట వెళ్ళే ప్రధాన రహదారి అయిన లవ్వాల స్టేజీ వద్ద ఉంటున్న ప్రజలు మా గూడెంను అధికారులు పట్టించుకోవడం లేదంటున్నారు. ఓట్ల కోసం వస్తారు కానీ వర్షాలు కురిసేటప్పుడు ఎవ్వరూ కనపడరని వాపోతున్నారు. తాడ్వాయి ఆరోగ్య కేంద్రం డాక్టర్‌లు ఆధ్వర్యంలో జిల్లా వైద్యాధికారి అప్పయ్య మా గూడెం వచ్చి జ్వరాలు రాకుండా మందులు ఇచ్చిపోతారు. వాళ్ళు మాత్రం



మా గురించి మంచిగా చెబుతారు. వాగు నీళ్ళు త్రాగవద్దని సూచిస్తారు. కానీ మాకేమైనా మినరల్ వాటర్ ఉన్నాయా ? అని ప్రశ్నిస్తున్నారు. మేము కూడా మీలాంటి మనుషులమే కదా ... మా వైపు ఎందుకు చూడరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడికి డాక్టర్‌లు అయితే అప్పుడప్పుడు వస్తుం టారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మాత్రలు,



టానిక్‌లు ఇచ్చి పోతుంటారు. తాడ్వాయి ఆరోగ్య కేంద్రం వైద్యుడు డా.చిరంజీవి ఆద్వ ర్యంలో ఈ గూడెంకు గొత్తికోయలకు జబ్బు చేయకుండా వైద్యశిభిరాన్ని నిర్వహించారు. పిల్లలకు, మహిళలకు డిఎం అండ్ హెచ్‌వో అప్పయ్యనే వైద్యపరీక్షలు నిర్వహించారు. కొంత బలహీనంగా ఉందని, సరైన ఆహారం తీసు కోవాలని అందరికి సూచించారు. మంచి తిండి తినాలని, గొత్తికోయలకు చెప్పారు. అడవిలో దొరికే గడ్డలు, పండ్లు, ఫలాలు తినాలని చెప్పారు. జ్వరాలు వస్తే తాడ్వాయి ఆసుపత్రికి రమ్మని తెలిపారు. ఆసు పత్రిలో ఎల్లప్పుడు అందుబాటులోనే డాక్టర్ సిబ్బంది ఉంటారు. ఈ కార్య క్రమంలో డీఎంవో సంజీవరావు, ఏఎన్ఎం మంగా, ఆశావర్కర్ తదితరులు సేవ లందించారు. మండలంలోని ఉన్నటువంటి గొత్తికోయ గూడెంను సందర్శించి వ్యా ధులు రాకుండా మందులు ఇస్తున్నామని తాడ్వాయి డా.చిరంజీవి అన్నారు. ఇంకేమైనా అయితే ములుగు ఆసుపత్రికి వరంగల్ ఎంజీఎంకు తరలిస్తామని చెప్పారు.

# ఓరుగల్లు నగరంపై సీఎం నజార్

**మొదటి పేజీ తరువాయి**

ఓరుగల్లు నగరానికి రానున్నారు. గత డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా లోక్‌సభ ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి నగరంలో పలు సందర్భాలు వచ్చిన సందర్భంగా నగర ప్రజలకు పలు హామీలు ఇచ్చిన విషయం విధీతమే పైన పేర్కొనబడిన సమస్యలతో ఓరుగల్లు నగర చుట్టూర ఔటర్ రింగ్‌రోడ్డు, ఇన్నర్ రింగ్‌రోడ్డు, మామునూరు ఎయిర్‌పోర్టు పునరుద్దరణకు చర్యలు చేపడుతామని తెలంగాణ రాష్ట్రంలోనే ఓరుగల్లును అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తానని నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని సీఎం రేవంత్‌రెడ్డి నగర ప్రజలకు హామి ఇచ్చారు. కాగా అధికారం చేపట్టి ఆరు నెలలు గడిచినప్పటికి ఓరుగల్లు నగరంలో ఎమ్మెల్యేలు, మంత్రులు, ఉన్నతాధికారులు సమీక్షలు నిర్వహించారే తప్పా ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోవడంతో ఓరుగల్లు నగర ప్రజలకు నుండి విమర్శలు వస్తున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి నగరానికి రానుండటం నగరానికి మంచి రోజులు వచ్చాయా...?





నగర సమస్యలు తీరేనా..? చినుకు పడితే చిన్న పాటి వర్షాలకే చిత్తడి చిత్తడిగా మారుతున్న ఓరుగల్లు నగరంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక నిధులు కేటాయించి ఓరుగల్లు నగరాన్ని అభివృద్ధి పరుచాలని నగర ప్రజలు కోరుతున్నారు. ఓరుగల్లు నగరానికి సీఎం రేవంత్‌రెడ్డి వరాల జల్లులు కురిపిస్తారా..? ఇచ్చిన హామీలు నెరవేరుస్తారా వేచి చూడాలి..?

# రైతుల అభ్యున్నతి కోసమే రైతు నేస్తం కార్యక్రమం

**మొదటి పేజీ తరువాయి**

రైతుల అభ్యున్నతి కోసం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నేరుగా రైతుల వద్దకు వెళ్లి పంట సాగులో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకొని పరిష్కరించాలనే ఆలోచనతోనే రైతు నేస్తానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలోనే రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని చేపట్టి రైతులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృత అవగాహన కల్పించుటకు పలు సూచనలు చేశారు. వర్ధన్నపేట కేంద్రంలోని రైతు వేదిక నుండి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా




కలెక్టర్ డాక్టర్ శారదా జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్‌తో కలిసి హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఆవిష్కరణలు క్షేత్రత్రస్థాయిలోకి తీసుకళ్లడం కొరకు ప్రతి మంగళవారం, శుక్రవారం విస్తరణాధికారులు, రైతులతో రైతు నేస్తం పేరిట రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు పాల్గొన్నారు.

## ప్రజలు, యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలి

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ప్రజలు, యువత, విద్యార్థులు మత్తు పదార్ధాలకూ దూరంగా ఉండాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో యాంటీ డ్రగ్ అవగాహన పోస్టర్‌ను డిఎస్పీలతో కలిసి ఎస్పీ కిరణ్ ఖరే ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..మత్తు పదార్థాలు వాడటం వల్ల శారీరక, మానసిక సమస్యలు తలెత్తుతాయని, మత్తు పదార్ధాలకు, చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలని, జిల్లాలో ప్రజలకు యాంటీ డ్రగ్స్‌పై చైతన్య పరిచే వివిధ కార్యక్రమాలు చేపడుతామని ఎస్పీ పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబంధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు గాని, డయల్-100కు గాని ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచబడుతాయని ఎస్పీ తెలిపారు. కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం, సైబర్ క్రైమ్ డిఎస్పీలు సంపత్ రావు, గడ్డం రామ్మోహన్ రెడ్డి, సుభాష్ బాబు, ఇన్స్‌పెక్టర్ రవీందర్ పాల్గొన్నారు.



## వీధి కుక్కల హల్‌చల్

*పరకాల-ప్రభాతవార్త:*

పరకాల మున్సిపాలిటీ పరిధిలో కుక్కలు రెచ్చిపోతున్నాయి. నడుచుకుంటూ వెళుతున్న వారిని టార్గెట్ చేసుకొని గుంపులు గుంపులుగా దాడులకు తెగబడుతున్నాయి. చిన్న పెద్ద తేడా లేకుండా అందరినీ విచక్షణ రహితంగా ఒక్కసారిగా అరుస్తూ దాడులు చేస్తున్నాయి. దీంతో పాదాచారులు నడుచుకుంటూ వెళ్లాలంటేనే ఆందోళన చెందుతున్నారు. రోజు వారి వాకింగ్ చేస్తున్న క్రమంలో వీధి కుక్కలు ఒక్కసారిగా ఒక్కరిపై దాడి చేసేందుకు యత్నించాయి. సుమారు 8 కుక్కలు ఒక్కసారిగా మహిళను చుట్టుముట్టాయి. దీంతో మహిళ ఎటుపోవాలో అర్ధం కాక వాటిని అడ్డుకునేందుకు ప్రయత్నించింది. సుమారు ఐదు నిమిషాల పెనుగు లాట తరువాత వాహనదారులు గుర్తించి వీది కుక్కలను తరిమికొట్టారు. దీంతో మహిళకు ప్రాణాపాయం తప్పింది. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ వీధి కుక్కల పటన అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న పెద్దా తేడా లేకుండా ఒక్కసారిగా మీద పడితే ప్రాణాలకు ప్రమాదం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వీధి కుక్కల భారీ నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

## రాహుల్ గాంధీని శాలువాతో సన్మానించిన మంత్రి డా. సీతక్క

*ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :*



ఎంపీగా ప్రమాణ స్వీకారం చేసిన కాంగ్రేస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీని తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) మంగళ వారం ఢిల్లీలో మర్యాద పూర్వ కంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రేస్ పార్టీ ఎంపీల ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీతక్క దేశ ప్రజల పక్షాన రాహుల్ గాంధీ ప్రశ్నించే గొంతుకై పేద ప్రజల పక్షాన పార్లమెంట్‌లో తన గొంతును వినిపించి ప్రజలకు అండ దండగా ఉంటారని అన్నారు. పేదల కష్టాలు తెలిసిన నాయకుడు రాహుల్ గాంధీకి తోడుగా దేశ ప్రజలు ఉంటారని మంత్రి సీతక్క ఈ సందర్భంగా తెలిపారు.

## నేడు స్పోర్ట్స్ స్కూల్‌లో ప్రవేశాలకు ఎంపిక

*గూడూరు, జూన్ 26, ప్రభాతవార్త*

హైదరాబాద్‌లోని హకీంపేట స్పోర్ ్స స్కూల్‌లో ప్రవేశాల కొరకు మండల స్థాయి ఎంపిక కార్యక్రమం ఈనెల 26న గూడూరు బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు ఎమ్మీఓ శ్రీదేవి తెలిపారు. ఆ పాఠశాలలో 4వ తరగతిలో ప్రవేశం కొరకు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశానుసారము ఈ ఎంపిక ప్రక్రియలో భాగంగా క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన బాలబాలికలకు మళ్లీ జిల్లా స్థాయిలో ఎంపిక ప్రక్రియ ఉంటుందని తెలిపారు. మండలస్థాయిలో ఎంపిక కొరకు పాల్గొనే విద్యార్థులు తమ వెంట వారి డేట్‌ఆఫ్‌బర్త్, క్యాస్ట్, స్టడీ సర్టిఫికెట్లు, 3వ తరగతి ప్రో గ్రెస్ రిపోర్టు, ఆధార్‌కార్డులకు సంబంధించిన రెండు సెట్ల జిరాక్స్ కాపీలు, 5 పాస్పోర్ట్‌సైజ్ ఫోటోలు తీసుకొని రావాలని ఎమ్మీఓ కోరారు.

## మహిళా శక్తి పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

### -వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

*వరంగల్,ప్రభాతవార్త:*

మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్డర్ డాక్టర్ సత్య శారదా అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశం మందిరంలో సెర్ప్, స్త్రీ నిధి సిబ్బందికి మహిళా శక్తి కార్యక్రమం అమలుపై జరిగిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మహిళా శక్తి పథకానికి సంబంధించి లబ్ధిదారులను నిర్ణీత సమయంలోగా గుర్తించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్యా దేవి, అదనపు డిఆర్డిఓ రేణుక, జిల్లా పరిశ్రమల అధికారి నర్సింహ మూర్తి, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ మధుసూదన్ రావు, ఈడీఎం రాజ్‌కుమార్, డైరీ, పశు సంవర్ధక శాఖ, డిపిఎం, ఎస్బిఐ, ఫుడ్ సేఫ్టీ, రెడ్కో, కృషి విజ్ఞాన కేంద్ర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల గుర్తింపును రద్దు చేయాలి

### కేసముద్రంలో డిఎస్ఎ ఆందోళన

*కేసముద్రం, జూన్ 25, ప్రభాతవార్త*

కేసముద్రం మండల కేంద్రంలో శ్రీచైతన్య పేరుతో నిర్వహిస్తున్న ఎస్వీవి పాఠశాల గుర్తింపును ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ డెమోక్రటిక్ స్టూడెంట్ అసోసియేషన్ (డిఎస్ఎ) ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్ మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నింబంధనలకు వ్యతిరేకంగా శ్రీచైతన్య పేరును వాడుకుంటూ ఈ పాఠశాలను నిర్వహిస్తున్నారని ఆరోపించారు. పాఠశాల అడ్మిషన్లు, పాఠ్య పుస్తకాలు, స్కూల్ ఫీజుల పేరుతో భారీగా డబ్బులు వసూలు చేస్తూ విద్యను సంతలో వ్యాపారంగా మారుస్తున్నారన్నారు. ఈ వ్యవహారాన్ని స్థానిక ఎమ్మీఓ దృష్టికి తీసుకుపోగా దాటవేసే ధోరణిలో సమాధానం ఇచ్చారని, డిఇఓను ఫోన్ ద్వారా సంప్రదించే ప్రయత్నం చేయగా ఆయన కూడా స్పందించలేదన్నారు. దీని వెనక ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి కేసముద్రంలో శ్రీచైతన్య పేరుతో నడుస్తున్న




వివేకానంద పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేసారు. లేకుంటే తమ ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ ప్రతినిధులు మున్నా గణేష్, జిగర అనిల్, ఉప్పుల శివ, అనిల్, నవీన్, ఉమంత్, రాజు, మజీత్, రవి పాల్గొన్నారు.

# నివాసాల మధ్య అనుమతి లేని అతిథి గృహాలు

### నివాసాల మధ్య అనుమతి లేని అతిథి గృహాలు

### అసాంఘీక కార్యకలాపాలకు అడ్డగా ఆ.. గృహాలు

### రాత్రి వేళల్లోనే నడుపుతున్నట్టు స్థానికుల ఆరోపణ

### అతిథి గృహాల పేరిట దందా నడిపేది ఎవరు?

### పట్టించుకోని పోలీసు అధికారులు

*పోచమ్మ మైదాన్, జూన్ 25, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ మహానగర పాలక సంస్థ పోచమ్మ మైదానం పరిధిలోని 21వ డివిజన్ ఎల్బీనగర్‌లో విందు, వినోదాల పేరిట అసాంఘీక కార్యక్రమాలకు అతిథి గృహాలు అడ్డాగా మారాయి. కుటుంబాలతో నివాసముంటున్న ఇంతే జార్గంజ్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఎల్బీనగర్ టెలికాం కాలనీలో గత కొంతకాలంగా ఎటువంటి అనుమతి లేకుండా నివాసాల మధ్య దాదాపు రెండుకు పైగా అతిథి గృహాలు వెలిశాయి. అతిథి గృహాల పేరిట గెస్ట్ హౌస్‌లో రెండు ఫంక్షన్లు, పంక్షన్ల పేరిట పార్టీల చేయడంతో పాటు అర్ధరాత్రి వరకు డిజె చప్పుళ్లతో ఆ కాలనీ వాసులకు కునుకు కరువైంది. అంతేకాకుండా వయస్సుపైబడిన వృద్ధులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని ఏండ్లుగా కుటుంబాలకు మాత్రమే నివాసానికి కిరాయికి ఇస్తున్న ఇంటిని మూడు నెలల క్రితం స్థానిక ప్రజాప్రతినిధి అండదండలతో గెస్ట్‌హౌస్‌గా మార్చి, సుమారు రోజుకి 10వేల చొప్పున కిరాయికి ఇచ్చి డబ్బే లక్ష్యంగా చేసుకుని దందా షురూ చేశారని స్థానికులు అంటున్నారు. రెసిడెన్షియల్ పేరుతో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇంట్లో అక్రమంగా గెస్ట్‌హౌస్ అని బోర్డు పెట్టి కమర్షియల్ బిజినెస్‌లు నడపడం ఎంత వరకు సమంజసమని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

### ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు

టెలికాం కాలనీ వాసులు అందరూ కలిసి స్థానిక పోలీసు స్టేషన్ అయిన ఇంతేజారుగంజ్‌కు వెళ్లి ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని కాలనీ వాసులు మండి పడుతున్నారు. అంతేకాక స్వయంగా మంత్రిని కలిసి తమగోడును విన్నవించుకున్న అనంతరం పోలీసులకు మంత్రి చెప్పినా పోలీసులు




పట్టించుకోకపోవడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేకాకుండా పోలీసులు ఇది తమ పని కాదు, మున్సిపల్ అధికారుల దగ్గరకు వెళ్లండి అని స్థానికులకు ఉచిత సలహాను ఇవ్వడంతో పాటు మున్సిపల్ అధికారుల నుంచి కంప్లైంట్ వస్తేనే చర్యలు తీసుకుంటానని పోలీసులు సమాధానం ఇచ్చారని స్థానికులు చెబుతున్నారు.

### బల్దియా ప్రజావాణిలో స్థానికుల ఫిర్యాదు

సోమవారం నిర్వహించే ప్రజావాణి మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో బల్దియా సిఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్ స్థానిక పోలీసు స్టేషన్‌కు అతిథి గృహాలకు ఎటువంటి అనుమతులు లేవని వాటిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇక పోలీసులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

### స్థానికుల మనోవేదన

గతంలోలాగే కుటుంబాలకు ఇంటిని కిరాయికి ఇస్తేనే తమకు ఎలాంటి ఇబ్బందులకు ఉండవని ఇంతేజార్ గంజ్ పోలీసులు ఇప్పటికైనా స్పందించి గెస్ట్‌హౌస్‌ల పేరిట అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడుతున్న అతిథి గృహాలను ఖాళీ చేయించి వాటిని ప్రోత్సహించి నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కాళోజీ కళాక్షేత్ర నిర్మాణ పనుల్లో వేగం పెంచండి

### కుడా వైస్‌చైర్మన్ అశ్విని తానాజీ వాకడే

### కాళోజీ కళాక్షేత్రం ఐఆర్ఆర్ పనుల పరిశీలన

*పోచమ్మ మైదాన్, జూన్ 25, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. మంగళవారం కాళోజీ కళాక్షేత్రంతో పాటు ఇన్నర్ రింగ్ రోడ్డు (ఐఆర్ఆర్) పనులకు కూడా వైస్ చైర్మన్ క్షేత్రస్థాయిలో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ కళాక్షేత్రం నిర్మాణ పనులు 80 శాతం పూర్తి కావడం జరిగిందని, మిగతా పనులు ఆగస్ట్ 31లోగా పూర్తి చేయాలని అన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్డు పనులు ఇప్పటికీ 70 శాతం పూర్తి కావడం జరిగిందని, మిగతా వివాదంలో ఉన్న స్థలాలను త్వరగా పరిష్కరించి ఐఆర్ఆర్ ప్యాచ్‌వర్కు పనులను నిర్దిష్ట గడువు లోగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీంరావ్ తదితరులు పాల్గొన్నారు.






## జంగాలపల్లిలో గుడుంబా దాడులు

*గంగారం, జూన్ 25, ప్రభాతవార్త*



మండలంలోని జంగాలపల్లి గ్రామంలో మంగళవారం గంగారం ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు గుడుంబా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 120 లీటర్ల చెక్కర పానకం ధ్వంసం చేసి 10 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవికుమార్ మాట్లాడుతూ గుడుంబా తయారు చేసినా, విక్రయించినా సదరు వ్యక్తులపై చట్ట పరంగా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ప్రమాదకరమైన వ్యర్థాలతో గుడుంబా తయారు చేస్తున్నారని, దానిని తాగడం వల్ల ప్రజల ప్రాణాలకు ప్రమాదమని అన్నారు. గుడుంబా తయారీ, అమ్మకాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు అందజేయాలని కోరారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గుడుంబా దాడులు నిర్వహించడం జరిగిందన్నారు.

## పార్టీ సభ్యత్వ బీమా చెక్కు అందజేత

*గూడూరు, జూన్ 26, ప్రభాతవార్త*



మండలంలోని బొల్లెపెల్లి గ్రామంలో కొన్ని రోజుల క్రితం ప్రమాద వశాత్తు మృతి చెందిన బానోతు గణపతి కుటుంబానికి టిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ బీమా చెక్కును ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకటకృష్ణారెడ్డి, నూకల సురేందర్‌లు మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసారు. ఈమేరకు మంగళవారం బొల్లెపెల్లి గ్రామాన్ని సందర్శించిన వీరు గణపతి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ సభ్యత్వ బీమా కింద విడుదలైన రూ.2 లక్షల చెక్కును టిఆర్ఎస్ స్థానిక నాయకుల సమక్షంలో వారికి అందజేసారు. బీమా మొత్తం రావడానికి సహకరించిన మానుకోట మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు హరి, సొల్లేటి వెంకటాచారి, అజ్మీర రవి, బానోతు రాజన్, చీర శ్రీనివాస్, మాలోతు బీమా, మంగ మహేందర్, ఈరు, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.

## డివిజన్ అధ్యక్షులకు సన్మానం

*పోచమ్మ మైదాన్, జూన్ 25, ప్రభాతవార్త*



వరంగల్ జిల్లా అఖిల భారత పద్మశాలి జిల్లా అధ్యక్షులు డాక్టర్ లయన్ ఆడెపు రవీందర్, కోఆర్డినేటర్ వద్నాల నరేందర్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులను సన్మానించారు. మంగళవారం కార్య వర్గ సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి 19వ డివిజన్ అధ్యక్షులు క్యాతం రంజిత్, 20వ డివిజన్ అధ్యక్షులు ములుకు సురేష్, 26వ డివిజన్ అధ్యక్షులు కూచన రమేష్‌లనుఘనంగా సన్మానించారు. అనంతరం వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆడెపు రవీందర్ మాట్లాడుతూ పద్మశాలి ఈ కార్యక్రమంలో సామల వెంకట స్వామి, బొద్దుల కుమార్, వేముల నాగరాజు, వంగరి రాంప్రసాద్, దుస్సా కృష్ణ, కుందారపు గోపి, గుండు శ్రీనివాస్, బాల మోహన్ రాజ్, చిలగాని రమేష్, బొప్పరాతి నగేష్, కూచన శివ, సిరిపురం శోబాబు, రామశివ, రంగు శ్రీధర్, చింతకింది రాజకుమార్, పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వరద కోతలో గుంతలు పడ్డ చిధినపల్లి ఆర్ అండ్ బి రోడ్

*కాటారం, జూన్ 25, ప్రభాతవార్త*



కాటారం మండలంలోని గారెపల్లి ప్రభుత్వ దవాఖానా నుండి చిదినపల్లి వరకు వెళ్ళే ఆర్ అండ్ బి రహదారి దంతలపల్లి గ్రామ మూలమలుపు వద్ద గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాల వరదకు రోడ్ క్రింద భాగంల గోయిలాగా ఏర్పడింది. పైన మాత్రం రోడ్ బాగానే ఉంది కానీ క్రింది బాగం కోతకు గురై గోయి ఏర్పడింది. వాహనాలలో రద్దీ ఉండే ఈ రోడ్డు వాహనాలు ఆపై నుండి వెళితే మాత్రం తప్పకుండా భారీ ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. రోజు వాకింగ్ వచ్చే వారు గమనించి అటువైపు వాహనాలు వెళ్లకుండా మానవత్వంతో బండలు పెట్టారు. దయచేసి ఆర్ అండ్ బి అధికారులు స్పందించి ఆ గుంతను పూడ్చి వేయాలని, లేకుంటే పెద్ద ఎత్తున ప్రమాదాలు జరగవచ్చని గ్రామ ప్రజలు, రైతులు, వాహనదారులు పాదచారులు కోరుతున్నారు.

## తాడిచర్ల సొసైటీ తాత్కలిక చైర్మన్ గా ఇప్ప మొండయ్య

**-ఎంసీ మీటింగ్ లో ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా సహకార అధికారి**

*మల్హర్‌రావు, జూన్ 25, ప్రభాతవార్త*



మండల కేంద్రమైన తాడిచర్ల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవిపై ఉత్కంఠ వీడింది. ఎట్టకేలకు మంగళవారం నిర్వహించిన ఎంసీ మీటింగ్ లో డైరెక్టర్ ఇప్ప మొండయ్య ను తాత్కాలిక చైర్మన్ గా నియమిస్తూ జిల్లా సహకార అధికారి శైలజ ఉత్తర్వులు జారీ చేశారు. సహకార సంఘం కార్యాలయం లో మంగళవారం ఎంసీ మీటింగ్ నిర్వహించగా అందుఓ మొత్తం ఎనిమిది మంది డైరెక్టర్లు పాల్గొన్నారు. పాల్గొన్న డైరెక్టర్లలో ఐదుగురు ఇప్ప మొండయ్యకు మద్దతు తెలపడంతో డిసిఓ ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా మీటింగ్ లో పాల్గొన్న బిఆర్ఎస్ మద్దతు డైరెక్టర్లు సమావేశాన్ని బహిష్కరించారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు ఒన్న తిరుపతిరావు, మల్కా సూర్క ప్రకాష్ రావు, సర్వ నాయక్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్టు ఉద్యోగి ప్లాట్ కబ్జా

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:*

2007లో లష్కర్ సింగారం సర్వే నెంబర్ 294లో 287 గజాల ప్లాట్ కొనుగోలు చేసి ముల్లె ఇందిరా, అదే ప్లాట్‌ను నకిలీ పత్రాలు సృష్టించి బొజ్జ సరోజ పేరుతో డబుల్ రిజిస్ట్రేషన్. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమీప బంధువు రాకేష్‌రెడ్డిపై కబ్జా ఆరోపణలు చేస్తున్న బాధితులు, కోర్టు తీర్పును ఉల్లంఘించి అక్రమంగా నిర్మాణం చేస్తున్నారని, పోలీసులు, మున్సిపల్ అధికారులు కబ్జాకోరులకు సహకరిస్తున్నారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు అక్రమ నిర్మాణాన్ని అడ్డుకొని తమకి న్యాయం చేయాలని కోరుకుంటున్న బాధితులు.



## భరోసా వితరణ

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25 :*



మణుగూరు మండలం సమితిసింగారం పంచాయతీ విద్యానగర్ కాలనీలోని నిరుపేద కుటుంబానికి చెందిన మడిపెద్ది నగేష్ కుటుంబానికి భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం బియ్యం, నిత్యావసర సరుకులు వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ గౌరవ అధ్యక్షులు లింగబాబు మాట్లాడుతూ.. నిరుపేద కుటుంబాలకు భరోసా వెల్ఫేర్ సొసైటీ అండగా ఉంటుందన్నారు. ఇప్పటికే అనేక కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు ఎండీ అమీనుద్దీన్, సభ్యులు ఇజ్జాల రవికుమార్, సుదీప్తి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో ఫీవర్ సర్వే

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25 :*



మణుగూరు పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మంగళవారం సమితిసింగారం పంచాయతీలోని విద్యానగర్, రిక్షాకాలనీల్లో ఫీవర్‌సర్వే నిర్వహించారు. జ్వరపీడితుల నుంచి రక్తనమూనాలు సేకరించారు. అనంతరం పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ సిబ్బంది రాంప్రసాద్, ఉమేష్, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

## సికిల్‌సెల్ ఎనీమియాపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 25 :*



మణుగూరు మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం సికిల్‌సెల్ ఎనీమియాపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో జయలక్ష్మి, సూపర్వైజర్లు సత్యవతి, సుశీల, భద్రమ్మ, పద్మ, సరోజిని, రాజమణి, అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రీస్కూల్ టీచర్లకు ట్రైనింగ్**

మణుగూరు మండల కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రీస్కూల్ పాఠ్యాంశాలపై పూర్తి అవగాహన కొరకు పూర్వ ప్రాథమిక విద్యయొక్క ఆవశ్యకత గురించి టీచర్లకు ట్రైనింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం మూడురోజు పాటు జరుగుతుందని సీడీపీవో జయలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు సుశీల, సరోజిని, సత్యవతి, పద్మ, సక్కూబాయి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త :*

నగరంలో మమతా సబ్‌స్టేషన్ నుండి మమతా ఫీడరు మెయింటేనెన్స్ పనుల్లో భాగంగా ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనున్నదని ఖమ్మం నాల్గవ పట్టణ ఏఈ ఎండీ అబ్దుల్ ఖదీర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మత్తుల్లో భాగంగా హార్వెస్ట్ స్కూల్, చెరువు బజారు, అబ్దుల్‌కలాం నగర్, పాకబండ పార్క్, కర్నాటక కృష్ణ ట్రాన్స్ఫార్మర్ ఏరియాలో విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించగలరని కోరారు. అంతేకాకుండా ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకూ దంసలాపురం సబ్ స్టేషన్ పరిధిలో కూడా విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగునున్నట్టు తెలిపారు. అందులో భాగంగా అగ్రహారం కాలనీ, ఎస్ఆర్‌హోమ్స్, దంసలాపురం ఓల్డ్ కాలనీ, న్యూ కాలనీ, సీతారాంపురం, కొత్తూరు ఏరియాలో విద్యుత్ అంతరాయం కలుగనున్నట్టు తెలిపారు.




## హలో మాదిగ ఛలో వరంగల్ కవాతుని విజయవంతం చేయాలి

**కాటారం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ**

*కాటారం, జూన్ 25, ప్రభాతవార్త*



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్‌లో జూలై 7న నిర్వహించే హలో మాదిగ ఛలో కవాతు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాటారం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ ఓ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. మాదిగల జాతిపిత, ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ గారు ఎమ్మార్పిఎస్ ని స్థాపించి 30 వసంతాలు పూర్తిచేసుకున్న క్రమంలో మన మాదిగ మహాజన కవాతు కార్యక్రమానికి పూనుకున్నారని చిరంజీవి మాదిగ పేర్కొన్నారు. ఎస్సి వర్గీకరనే లక్ష్యంగా నిర్వహించే కార్యక్రమానికి కాటారం మండలం లోని ప్రతీ మాదిగ బిడ్డతో పాటు ఎమ్మార్పిఎస్ కార్యకర్తలు తమ బాధ్యతగా భావించి అధిక సంఖ్యలో తరలివచ్చి కవాతు సభను విజయవంతం చేయాలని చిరంజీవి మాదిగ కోరారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

*కాటారం, జూన్ 25, ప్రభాతవార్త*

33 కెవి వల్లంకుంట, తాడిచెర్ల లైన్లో ట్రీ కటింగ కారణంగా నేడు ఉదయం 8:00 గంటల నుండి 11:00 వరకు కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం మండలంలోని ధన్వాడ, గంగారం, దామకుంట సబన స్టేషన్లకు మరియు కొయ్యూరు మండలంలోని కొయ్యూరు, మల్లారం, రుద్రారం, తాడిచెర్ల మరియు పెద్దతుండ్ల సబ్‌స్టేషన్ లకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ నాగరాజు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. కావున విద్యుత్ వినియోగదారులందరూ గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలి

*మహాముత్తారం, జూన్ 25, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలం లోని రేగులగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో డ్రాప్‌ఔట్ ఫ్రీ విలేజ్ ప్రోగ్రాం కండక్ట్ నిర్వహించారు. అందరూ పిల్లల ను గవర్నమెంట్ స్కూల్స్ కి పంపించాలని అవగాహన కల్పించారు. అదే విధంగా అంగన్వాడిని సందర్శించి పిల్లల పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. గ్రామంలో మరుగుదోడ్ల నిర్మాణం కోసం జాబ్ కార్డు ఉన్న వారు అప్లికేషన్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నలో అస్పిరేషనల్ బ్లాక్ ప్రోగాం ఆఫీసర్ పృధ్వీరాజ్, డిస్ట్రిక్‌కో-ఆర్డినేటర్ తిరుమల్, ప్రేమల్ ఫౌండేషన్ మెంబర్ సహిల్, పంచాయతీ కార్యదర్శి గణపక కిషోర్ తో పాటు గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## చట్టవ్యతిరేకంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసి గర్భస్రావాకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్

*ప్రభాతవార్త-బాలసముద్రం:*

ఎలాంటి అనుమతులు లేకుండా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి గర్భస్రావాలకు పాల్పడుతున్న నలుగురు ముఠా హనుమకొండ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో మహిళలు ఉన్నారు. ఈ మూఠా నుండి పోలీసులు స్కానింగ్ మిషన్, ద్విచక్ర వాహనం, మూడు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టు చేసిన వారిలో బస్కే స్రవంతి, కాసిరాజు దిలీప్, జంగా రాజమని, ఏకుల నరేష్‌లు ఉన్నారు. ఈ అరెస్టుకు సంబంధించి హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి వివరాలను వెల్లడించారు.

# ఇండియన్ నెంబర్ వన్ చెస్ గ్రాండ్ మాస్టర్ అర్జున్‌ను సన్మానించిన ఎమ్మెల్యే



ప్రభాతవార్త-బాలసముద్రం: హన్మకొండ జిల్లాకు చెందిన ఇండియన్ నెంబర్ వన్ మరియు ప్రపంచ నెంబర్ 4 గ్రాండ్ మాస్టర్ అర్జున్‌ను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సన్మానించారు. మంగళవారం హన్మకొండ జిల్లాకు చెందిన ఇండియా నెంబర్ వన్ మరియు గరిష్టంగా 2778 రేటింగ్‌ను సాధించి ప్రపంచంలోని టాప్ 4లోకి ప్రవేశించిన అంతర్జాతీయ చెస్ గ్రాండ్ మాస్టర్ ఇ.అర్జున్‌ను కుడా కార్యాలయంలో వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకమండలి సభ్యులు ఈ.వి శ్రీనివాస్ రావు శాలువాతో సన్మానించి మెమొంటో బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జ్యోతి డాక్టర్ ఇ.శ్రీనివాస్ రావు తనయుడు ఇ.అర్జున్(20) కేవలం 7 సంవత్సరాల వయస్సులో తన చదరంగం ప్రయాణాన్ని ప్రారంభించి, ఆశ్చర్యకరమైన వేగంతో ర్యాంక్‌లను అధిరోహించి గరిష్టంగా 2778 రేటింగ్‌ను సాధించాడు మరియు ప్రపంచంలోని టాప్ 4లోకి ప్రవేశించిన అర్జున్‌ను సత్కరించే అద్భుతమైన గౌరవం మాకు లభించడం చాలా సంతోషంగా ఉందని అద్భుత ఆట తీరును ప్రతిభ కనబరిచి టైటిల్ సొంతం చేసుకోవడం అది మన హన్మకొండ జిల్లాకు చెందిన క్రీడాకారుడు కావడం చాలా గర్వంగా ఉందని అన్నారు. క్రీడాకారులను ఆదుకుంటామని, వారికి అండగా నిలుస్తామని, వారి అభ్యున్నతి కోసం తాము అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.




## ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునఖర్గేని కలిసిన ఎంపి కావ్య

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:



ఢిల్లీలోని ఏఐసిసి కార్యాలయంలో అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మాజీ ఉపముఖ్యమంత్రి, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం ఎంపి డాక్టర్ కడియం కావ్య పార్లమెంట్‌లో ఎంపిగా ప్రమాణస్వీకారం చేయనున్న సందర్భంగా ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేని ఆశీర్వాదలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ కడియం కావ్యకి మల్లికార్జునఖర్గే శుభాకాంక్షలు తెలిపారు.

# మహిళా శక్తి పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేయాలి

**-కలెక్టర్ డా.సతయశారదా**



ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ: మహిళా శక్తి పథకాన్ని జిల్లాలో సమర్ధవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా అధికారులకు సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సెర్ప్, స్త్రీనిధి సిబ్బందికి మహిళా శక్తి కార్యక్రమం అమలుపై జరిగిన అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సభ్యులకు మరింత చేయూత ఇచ్చేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నదని, ఈ పథకం కింద గ్రామ సమాఖ్యలోని సంఘాలకు కోటి రూపాయల వరకు వడ్డీలేని రుణాలను అందజేయడంతో పాటు ఎస్‌హెచ్‌జి మహిళలకు ఐదు లక్షల రూపాయల వరకు బీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. మహిళలకు ఆర్థికంగా శక్తిమంతులను చేసి వారిని కోటీశ్వరులను చేయడమే మహిళా శక్తి పథకం యొక్క ఉద్దేశమని, ఈ పథకాన్ని జిల్లాలో దిగ్విజయంగా నెరవేర్చాలని సూచించారు. స్వయం సహాయ సంఘాల ద్వారా పలు రకాల సూక్ష్మ పరిశ్రమలు, వ్యాపారాలను ప్రోత్సహించి సంఘాలలో సభ్యులుగా ఉన్న మహిళల ఆర్థిక స్వావలంబనకు సహకరించడం, మహిళల సామాజిక భద్రత కోణంలో సంఘాలను బలోపేతం చేయడం మహిళా శక్తి పథకం ప్రధాన ఉద్దేశాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కౌసల్యాదేవి, అదనపు డీఆర్డీవో రేణుక, జిల్లా పరిశ్రమల అధికారి నర్సింహామూర్తి, ఎస్సీ డీసీఎల్ ఎస్ఈ మధుసూదన్‌రావు, ఈడీ ఎం రాజ్‌కుమార్, డైరి, పశు సంవర్ధక శాఖ, డిపిఎం ఎస్బీఐ ఫుడ్ సేఫ్టీ, రెడ్కో, కృషి విజ్ఞాన కేంద్రం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ నిర్మాణం కోసం నాలాలను పరిశీలించిన కలెక్టర్



ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ: పరకాల పురపాలక సంఘం పరిధిలోని పలువొట్ల ఉన్న డ్రైనేజీ నిర్మాణం కోసం నాలాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, ఇతర అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. పరకాల నుండి హుజురాబాద్ రోడ్‌లోని బండ్లబాట వద్ద డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించిన సర్వే పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డీవో డా.కె.నారాయణ, ఏసీపీ కిషోర్‌కుమార్, పురపాలక సంఘం కమీషనర్ నర్సింగం, సర్వే, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా సంస్థల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలి




ప్రభాతవార్త- బాలసముద్రం: ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌళిక సదుపాయాలు కల్పించి, ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు ఆధ్వర్యంలో హన్మకొండ డీఈవో డా.ఎండి.అబ్దుల్‌హైకి వినతిపత్రం అందించారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు కనీస మౌళిక వసతులు కల్పించడంతో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం నిర్వహిస్తున్నదని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు మౌళిక సదుపాయాలు కల్పించాలని, ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. విద్యా సంస్థలు ప్రారంభమై 15 రోజులు కావోస్తున్న ప్రభుత్వ విద్యాస్థల్లోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారిందని, దళిత, గిరిజన బడుగు, బలహీన పేద వర్గాల విద్యార్థుల సమస్యలతో సతమతమవుతూ చదువులు కొనసాగించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల సంఖ్యకు సరిపడా తరగతి గదులు లేక బాత్రూం, లెట్ రూమ్స్ వంటి సౌకర్యాలు లేక సరిపడా ఉపాధ్యాయులు లేక స్కూలు శుభ్రం చేసే స్కావెంజర్లు లేక ప్రభుత్వ విద్యాం వ్యవస్థ కుంటు పడుతున్నదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు సరిపడా పాఠ్య, నోట్ పుస్తకాలు, టై, బెల్టు, షూస్ సకాలంలో పూర్తి స్థాయిలో అందించకపోవడంతో అనేక అవస్థలు పడుతూ చదువులు కొనసాగించాల్సి వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా పేరుకుపోయిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. పిడిఎస్‌యు జిల్లా నాయకులు నర్సయ్య, పి.రాజ్‌కుమార్, ఉదయ్, ఎం.రమేష్, అనిల్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభ్యున్నతి కోసమే రైతు నేస్తం కార్యక్రమం

**-జిల్లా కలెక్టర్ డా.సత్యశారదా**

ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ: రైతుల అభ్యున్నతి కోసం రైతు నేస్తం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ నేరుగా రైతుల వద్దకు వెళ్లి పంట సాగులో ఎదురవుతున్న ఇబ్బందులను తెలుసుకొని పరిష్కరించాలనే ఆలోచనతోనే రైతు నేస్తానికి శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు. ఈ నేపథ్యంలోనే రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానం కార్యక్రమాన్ని చేపట్టి రైతులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై విస్తృత అవగాహన కల్పించుటకు పలు సూచనలు చేశారు. వర్ధన్నపేట కేంద్రంలోని రైతు వేదిక నుండి రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ శారదా జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్‌తో కలిసి హాజరయ్యారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఆవిష్కరణలు క్షేత్రస్థాయిలోకి తీసుకళ్లడం కొరకు ప్రతి మంగళవారం, శుక్రవారం విస్తరణాధికారులు, రైతులతో రైతు నేస్తం పేరిట రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్, వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వన్ డిపో నుండి గుంటూరు, కూకట్పల్లి, శ్రీశైలంకు కొత్త బస్సు సర్వీసులు

ప్రభాతవార్త- బాలసముద్రం: తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వరంగల్-1 డిపో నుండి తేది 26-06-2024 బుధవారం హన్మకొండ నుండి గుంటూరు, కూకట్పల్లికి అదనంగా కొత్త రాజధాని ఏసీ సర్వీసులను, శ్రీశైలంకు అదనంగా కొత్త సూపర్ లగ్జరీ సర్వీసులను ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు తెలిపారు. వరంగల్-1 డిపో నుండి గుంటూరు, కూకట్పల్లి, ప్రధాన మార్గాలకు రేపటి నుండి కొత్త రాజధాని ఏసీ బస్సు సర్వీసులు, శ్రీశైలంకు అదనంగా కొత్త సూపర్ లగ్జరీ సర్వీసులను ప్రారంభిస్తామని ప్రయాణికులకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలను అందించడమే తమ ప్రధాన లక్ష్యం అని డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు తెలిపారు.

# ప్రజారోగ్యంపై పట్టింపు ఉన్న ప్రజావైద్యుడు

**30 ఏళ్లుగా వేలాది మందికి వైద్య సేవలు**
**డిఎంఅండ్‌హెచ్‌ఓ గా డా. అప్పయ్య విధులు**
**విధులపట్ల నిబద్ధత, పేదలంటే ప్రాణంగా సేవలు**
**సీజనల్ వ్యాధులపై వైద్యులను అప్రమత్తం చేస్తున్న వైనం**
**సామాజిక సేవా కార్యక్రమాలు, పేదలకు ఆర్థిక సహాయం**




*ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :*

అతనొక నిరుపేద కుటుంబ నుండి వచ్చిన ఉన్నతాధికారి.., పేదలంటే అతనికి ప్రాణం..,ఎంతోమందికి వైద్య సేవలందించిన ప్రజావైద్యుడు.., ములుగు ప్రాంతంలో వేలాది మంది ప్రజలు దైవంగా భావిస్తారు.., ప్రధానంగా దళిత, గిరిజనులతో పాటు అన్ని వర్గాల ప్రజలు.., నిరుపేద కుంటుంలో పుట్టిన అతడు కష్టపడి చదివి వైద్య పట్టా పొందాడు.., ఎంబీబీఎస్, డీజీఓ చదివి ములుగు జిల్లాలోనే వైద్యశాఖకు ఉన్నతాధికారిగా విధులు నిర్వహించడం.., అతనెవరో కాదు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య.., ఈ వారం అతనిపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం..., వివరాలలోకి వెళితే, ములుగు మండలంలోని అంకన్నగూడెం గ్రామానికి చెందిన అల్లెం లక్ష్మీనర్సయ్య, రామక్కల కు జన్మించిన ఆణిముత్యం. చిన్ననాటి నుండే చదువుకోవాలనే తపన అందుకు తగ్గట్టుగా కష్టపడటం అలవాటు చేసుకున్నాడు. ప్రభుత్వ పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కాలేజిల్లో చదువుకొని కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ చదువుకొని పట్టా పొందాడు, ఆ తరువాత మరింత కష్టపడి చదువుకొని డీజీఓ పట్టా పొంది ఎంతో మందికి వైద్య సేవలందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడిగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరి ఎక్కడ పనిచేసిన ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించారు. ఆ తరువాత డిప్యూటి డిఎంఅండ్‌హెచ్‌ఓగా, ఉమ్మడి భూపాలపల్లి జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా మచ్చలేని అధికారిగా విధులు నిర్వర్తించాడు. ఆ తరువాత ములుగు జిల్లా ఏర్పడినప్పటి నుండి ములుగు జిల్లా డిఎంఅండ్‌హెచ్‌ఓ గా డా. అల్లెం అప్పయ్య బదిలీ అయి విధుల్లో చేరాడు. ఇక అప్పటి నుండి అలుపెరుగని అధికారిగా నిరంతరం ములుగు జిల్లాలోని 9 మండలాలకు చెందిన ప్రాథమిక అరోగ్య కేంద్రాలను, ఆరోగ్య ఉపకేంద్రాలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ వైద్యులను, వైద్య సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ప్రభుత్వం పరంగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారు. డా. అల్లెం అప్పయ్య ఆధ్వర్యంలో ఆయా మండలాలలోని పీహెచ్‌సీలలో, పల్లె దవాఖానాల్లో డాక్టర్లు అంకిత భావంతో వైద్య సేవలందిస్తున్నారు. డా. అప్పయ్య ఆధ్వర్యంలో అంకన్న గూడెం గ్రామంలో బాల కుమార స్వామి దేవాలయం నిర్మించి ప్రతి సంవత్సరం ఆయన ఆధ్వర్యంలో జాతర నిర్వహించడం జరుగుతుంది. గిరిజనులతో పాటు, గిరిజనేతరులు కూడా జాతరకు హాజరై బాల కుమార స్వామిని పూజించి తరిస్తారు. ఎంతో మంది గిరిజన యువతీ యువతులకు విద్య, వైద్యం కోసం తన వంతుగా చేయూనందిస్తున్నారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర మేడారం సమయంలో ప్రభుత్వం తరపున మంత్రులు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతరలో లక్షలాది మంది ప్రజలకు వైద్య సేవలందించి అటు అధికారులు, ఇటు భక్తుల మన్ననలు పొందారు. తన సర్వీసులో ఇప్పటి వరకు ఎలాంటి రిమార్కు లేని ప్రజా వైద్యుడు డా. అప్పయ్య ములుగు జిల్లా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారు.

# ప్రజాస్వామ్యంలో చీకటి రోజు ఎప్పటికీ మరిచిపోలేము



**బిజెపి రాష్ట్ర నాయకురాలు కీర్తి రెడ్డి**
**దేశ చరిత్రలో జూన్ 25న ఎమెర్జెన్సీ**
**బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం**

*ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :*

ప్రజాస్వామ్యంలో ఎమెర్జెన్సీ చీకటి రోజును ప్రజలు ఎప్పటికీ మరిచిపోలేరని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి అన్నారు. ములుగు లో బిజెపి జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అధ్యక్షతన జరిగిన సమావేశం అనంతరం నల్ల బ్యాడ్జీలతో ములుగు జాతీయ రహదారి పై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాడిన వీరులను, స్మరిస్తూ ఉద్యమకారులను గుర్తు చేసుకున్నారు. అనంతరం చందుపట్ల కీర్తిరెడ్డి, సిరికొండ బలరాం లు మాట్లాడుతూ 1977 మార్చి 21 వరకు ఇందిరా గాంధీ రాజకీయ ప్రత్యర్థులను జైలుపాలు చేసి పత్రికలను సెన్సార్ చేశారన్నారు. వాస్తవాలను చెప్పేందుకు ప్రయత్నించిన పత్రికలపై తీవ్ర నిర్బంధం విధించారని, ప్రశ్నించే మేధావుల, పాత్రికేయుల గొంతు నొక్కారని, ఎన్నో సంస్థలను రద్దు చేశారని విమర్శించారు. భారత దేశ ప్రజాస్వామ్య చరిత్రలో 1975 జూన్ 25న ఒక చీకటి రోజుగా నిలిచిపోయిందని, ఇదే రోజున నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ దేశంలో అంతర్గత అస్థిరతను, అశాంతి కారణంగా చూపుతూ జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటించి, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను తుంగలో తొక్కారని అన్నారు. ఇదే రోజున ప్రధాన మంత్రి ఆదేశాల మేరకు హేమాహేమీ నాయకులైన అటల్ బిహారీ వాజ్‌పేయి. మొరార్జీ దేశాయ్, బిజూ పట్నాయక్, చంద్రశేఖర్ లాంటి వారెందరో ప్రముఖులతో సహా లక్ష మందికి పైగా ప్రజలను నిర్బంధించి జైళ్లలో పెట్టారని తెలిపారు. అంతె కాకుండా ఎన్నికలు వాయిదా వేయడం, ప్రభుత్వ వ్యతిరేక నిరసనలను ఉక్కుపాదంతో అణచివేయడం, పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు విధించడంతో పాటు కొన్ని చట్టాలను ప్రభుత్వానికి అనుకూలంగా మార్చడం జరిగిందని అన్నారు. ఎమర్జెన్సీ అంటే ఇందిరా గాంధీకి కాంగ్రేస్ పార్టీకి ఒక పర్యాయ పదంగా మారిపోయిందని తెలిపారు. 1975 జూన్ 25న విధించిన ఎమర్జెన్సీ 1977 మార్చ్ 21 వరకు అంటే 21 నెలల పాటు అమలులో ఉందని పేర్కొన్నారు. నాటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ రాజ్యాంగం లోని ఆర్టికల్ 352 ప్రకారం దేశంలో అంతర్గత అశాంతి కారణంగా ఉటంకిస్తూ అధికారికంగా ఎమర్జెన్సీని జారీ చేశారని కాంగ్రేస్ ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారని తెలిపారు. ఈ చీకటి రోజు కాంగ్రేస్ పార్టీ యొక్క పరాకాష్ట గా రాబోవు యువతరానికి తెలియ జేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్టీమోర్చా ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, ఉపాధ్యక్షుడు అడప బిక్షపతి, ఏనుగు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్, జిల్లా కార్యదర్శి శ్రీల మంతుల రవీంద్రాచారి, జినుకల కృష్ణాకర్ రావు, జాడీ వెంకట్, బిజెపి జిల్లా నాయకులు పల్ల బుచ్చయ్య, కారుపోతుల యాదగిరి, తిరుపతి రెడ్డి, ఉత్తమ్ కుమార్, స్వరూప, మండల అధ్యక్షులు గాదం కుమార్, తేజరాజు రాజ శేఖర్, రఘురాం, రాయంచు నాగరాజు, సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ, సతీష్, హరీష్, సిద్దూ, బాబు, నరేష్, సంపత్, చక్రి, శ్రీహరి, పాపిరెడ్డి, మహేందర్, రవీందర్ రావు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ లైఫ్ ఇన్సరెన్స్ బీమాతో క్లెయిమ్

**మృతుడి కుటుంబానికి రూ. 2 లక్షలు**
**శ్రీరామ్ లైఫ్ ఇన్స్‌రెన్స్‌తో ఆర్థిక భరోసా**
**వరంగల్ డివిజనల్ మేనేజర్ వర ప్రసాద్**
**ములుగు ఏరియా మేనేజర్ యాదండ్ల రాజు**

**వెంకటాపూర్, జూన్ 25, ప్రభాతవార్త :** వెంకటాపూర్ మండలంలోని బూర్గుపేట గ్రామానికి చెందిన బద్ది సారయ్య ఇటీవలే అనారోగ్యంతో మరణించగా వారికి శ్రీరామ్ లైఫ్ ఇన్స్‌రెన్స్ ద్వారా మంగళవారం రూ. 2 లక్షలు బీమా క్లెయిమ్ అందించడం జరిగింది. మృతుడు గత సంవత్సరం రూ. 15 వేల రూపాయలతో శ్రీరామ్ లైఫ్ ఇన్సురెన్స్‌లో పాలసీ చేశారు. బూర్గుపేట గ్రామ సర్పంచ్ చేడ సారంగపాణి, గ్రామ పెద్దల చేతుల మీదుగా రూ. 2 లక్షల క్లెయిమ్‌ను చెక్ ద్వారా అందించారు. ఈ సందర్భంగా శ్రీరామ్ లైఫ్ ఇన్స్‌రెన్స్ డివిజనల్ మేనేజర్ వరప్రసాద్ మాట్లాడుతూ ఇన్స్‌రెన్స్ చేయడం వల్ల అనుకోని ఆపద వచ్చినప్పుడు ఆర్థిక రక్షణ ఉంటుందని అన్నారు. అనంతరం నర్సంపేట, ములుగు ఏరియా మేనేజర్ యాదండ్ల రాజు మాట్లాడుతూ ప్రతి కుటుంబం కూడా పాలసీ చేయాలని, అందువల్ల భవిష్యత్తులో పొదుపు తో పాటు బీమా రక్షణ ఉంటుందని అన్నారు. బీమా చేయడం వలన కుటుంబానికి భరోసా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ బ్రాంచ్ మేనేజర్ మనుగొండ చిరంజీవి, రజనీకాంత్, వెంకటేశ్, రామారావు తదితరులు పాల్గొన్నారు.






# గుట్కాలు అమ్మితే కఠిన చర్యలు

**ఎస్సై జక్కుల సతీష్**

*వెంకటాపూర్, జూన్ 25, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలో గుట్కాల అమ్మకాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్ ఆదేశాలు జారీ చేయడమే తడవుగా సోమవారం రాత్రి వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ ఆధ్వర్యంలో పోలీసులు మండలంలోని పలు గ్రామాల్లోని వివిధ షాపుల్లో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నల్లగుంట గ్రామంలోని రఘు కిరాణం షాపులో సుమారు రూ 2 వేలు విలువ చేసే నిసేధిత గుట్కాలను స్వాధీనం చేసుకోవడంతో పాటు షాప్ యజమాని రఘు పై కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ గ్రామాల్లో నిషేధిత గుట్కాలు అమ్మడం, కొనటం చట్ట విరుద్ధమని ఆయన తెలిపారు. నిషేధిత గుట్కాలు అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గ్రామాల్లో ఎవరైనా గుట్కాలు అమ్మితే వారి సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్సై జక్కుల సతీష్ తో పాటు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ సానుభూతి

**కుటుంబానికి బిఆర్ఎస్ అండగా ఉంటుంది**
**బాలాజీ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**
**జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ గోవింద్ నాయక్**



**ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :** ములుగు మండలం మామిడిరేవు పాలెం గ్రామం ట్రాన్స్‌కో డిపార్ట్‌మెంట్‌లో పనిచేస్తూ కరెంటు షాక్‌కు గురై బాలాజీ మృతి చెందాడు. మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించగా విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ములుగు జిల్లా గ్రంథాలయం మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ ఏరియా ఆసుపత్రి వద్దకు చేరుకొని మృత దేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులకు తన సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలిపారు. మృతుడి కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, కార్యకర్తలు ఉన్నారు.

# డంపింగ్ యార్డు స్థలాన్ని పరిశీలించి ప్రత్యేక అధికారి

**పర్వతగిరి, జూన్ 25, ప్రభాతవార్త** పర్వతగిరి గ్రామపంచాయతీ ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డు మార్చుటకై ప్రత్యేక అధికారి ఎంపిడివో మాలోతు శంకం నాయక్, మండల పంచాయతీ అధికారి పాక శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రఘుబైరన్ కుంట వద్ద గల పర్వతాల శివాలయం గుట్ట వెనుక స్థలాన్ని పరిశీలించి అచటికి వెళ్ళుటకు దారిని ఏర్పాటు చేయుటకై పరిశీలించారు.



# బృణహత్యలు చేసే వారి పాపం పండింది

**-లింగ నిర్ధారణ పరీక్షలు చేసి గర్భస్రావాలకు పాల్పడుతున్న ముఠా గుట్టురట్టు**

**-అరెస్టు చేసిన హనుమకొండ పోలీసులు**

**-వివరాలను వెల్లడించిన ఏసీపీ దేవేందర్‌రెడ్డి**

*వరంగల్,ప్రభాతవార్త:*

ఎలాంటి అనుమతులు లేకుండా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి గర్భస్రావాలకు పాల్పడుతున్న నలుగురు ముఠా సభ్యులను మంగళవారం హనుమకొండ పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వారిలో మహిళలు ఉన్నారు. ఈ ముఠా నుండి పోలీసులు స్కానింగ్ మిషన్, ద్విచక్ర వాహనం, మూడు సెల్ ఫోనులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలను హనుమకొండ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ దేవేందర్ రెడ్డి వెల్లడించారు. చట్ట వ్యతిరేకంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేసి గర్భస్రావాలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేశామని, వారిలో బస్కే స్రవంతి భర్త, ప్రవీణ్ కడిపికొండ, కాజీపేట, కాసిరాజు, రాజయ్య పత్తిపల్లి గ్రామం, ములుగు, ప్రస్తుతము రాయపుర, హన్మకొండ కుమారపల్లి హన్మకొండ ఏకుల నరేష్ కాశీబుగ్గ, వరంగల్‌కు చెందిన వారు ఉన్నారని పోలీసులు అరెస్ట్ చేసిన ముఠాలోని ప్రధాన నిందితురాలు బస్కే స్రవంతి గతంలో హనుమకొండలో ఓ ఆసుపత్రిలో నర్సుగా పనిచేసింది. రెండు నెలల క్రితం మరో నిందితురాలు సమీప బంధువులు లింగ నిర్ధారణ పరీక్షలు చేయాల్సిందిగా మరో నిందితురాలు రాజమణి స్రవంతిని కోరడంతో నిందితురాలు స్రవంతి హనుమకొండలోని స్థానికంగా ఎలాంటి అర్హతలు లేని రహస్య స్కానింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్న మరో నిందితుడు కాసిరాజు దిలీప్ సహకారంతో హనుమకొండ వేయిస్థంబాల గుడి ప్రాంతంలో సదరు బాధిత మహిళకు చట్ట వ్యతిరేకం లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి




అమ్మాయిగా నిర్ధారణ అయిందని, దీనితో సదరు బాధితులకు గర్భస్రావం చేయాల్సిందిగా నిందితురాలు రాజమణి స్రవంతిని మరోసారి కోరడంతో కాశిబుగ్గలోని ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తున్న మరో నిందితుడు నరేష్ వద్ద గర్భస్రావం అయ్యేందుకు టాబ్లెట్ తీసుకొని స్రవంతి బాధిత మహిళకు ఇవ్వడంతో ఈ మాత్రను వేసుకున్న బాధిత మహిళకు ఆరోగ్యం క్షిణించడంతో సదరు బాధిత మహిళకు చికిత్స అందించడం కోసం నిందితురాలు ఇద్దరు బాధిత మహిళను హనుమకొండలోని స్థానిక ఆసుపత్రిలో చేర్పించి, అక్కడి నుండి తప్పించుకున్నారని తెలిపారు. జరిగిన విషయం బాధిత మహిళ డాక్టర్‌కు తెలపడంతో సదరు డాక్టర్ జిల్లా వైద్యాధికారికి సమాచారం ఇవ్వడంతో వైద్యాధికారులు ఇచ్చిన ఫిర్యాదుతో దర్యాప్తు చేపటిన్టన హనుమకొండ పోలీసులు చట్ట వ్యతిరేకం లింగ నిర్ధారణ చేసి అక్రమంగా గర్భస్రావాలకు పాల్పడుతున్న ముఠా సభ్యులను అరెస్టు చేసామని అన్నారు. ఈ ముఠాలోని ప్రధాన నిందితురాలు స్రవంతి గతంలోనూ ఇదే తరహాలో అక్రమంగా గర్భస్రావానికి పాల్పడటంతో స్రవంతిపై ఐదు కేసులు నమోదు చేసి జైలుకు తరలించామని అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఇన్‌స్పెక్టర్ సతీష్, ఎస్ఐ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.




## ఐజేయు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన మధుకు సన్మానం

*వరంగల్,ప్రభాతవార్త:*



ఐజేయు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సీనియర్ జర్నలిస్టు గాడిపెల్లి మధును మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని కార్యాలయంలో తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ నూటెంకి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు రావుల విశ్వ ప్రసాద్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సదానందం, ఐజేయు రాష్ట్ర నాయకులు కొండెం రవీందర్ రెడ్డి తదితరులు సన్మానించారు.

# అనుమతి లేని పాఠశాలల లిస్ట్ ప్రకటించాలి

**-విద్య దోపిడగిని అరికట్టాలి**

**-యుఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్**

*హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*

భారత టివి ఐక్య విద్యార్థి ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అనుమతి లేని పాఠశాలలను ప్రకటించాలని, విద్యా వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, విద్యాధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ విద్యా వ్యాపారం చేస్తున్న స్కూళ్ల గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా విద్యాధికారి కార్యాలయం ముందు బేటాయించి దాదాపు గంటసేపు ధర్నా జరిగింది. అనంతరం డీఈఓకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్ నాయక్ మాట్లాడుతూ.. నోట్ బుక్స్, యూనిఫామ్ అమ్ముతున్న స్కూలు గుర్తించి తక్షణమే వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. లేని




పక్షంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్నాలో నగర కార్యదర్శి బాలగోని రాకేష్, నాయకులు మహేష్, రాజేష్, వెంకటేష్, రంజిత్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో ఆలసత్వం వద్దు

**-అదనపు డీసీపీ సురేష్ కుమార్**

*వరంగల్,ప్రభాతవార్త:*




వ్యక్తిగత భద్రతా సిబ్బంది తమకు అప్పగించిన విధుల్లో అలసత్వం వహించవద్దని అదనపు డీసీపీ తెలియజేసారు. వరంగల్ పోలీస్ కమీషనరేట్‌కు చెందిన వ్యక్తిగత భద్రతా సిబ్బందికి ఒక రోజు శిక్షణ తరగతులను కమీషనరేట్ కార్యాలంయలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అదనపు డీసీపీ మాట్లాడుతూ.. వ్యక్తిగత భద్రతా సిబ్బందిగా విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది నిరంతరం అప్రమత్తం వ్యవహరించాల్సి ఉంటుందని, శత్రువులకు ఎలాంటి అవకాశం కల్పించిన భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, ఇలాంటి ప్రమాదాల నివారణకై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.

# ఉచిత మెగా వైద్య శిబిరం

**-పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

*రాయపర్తి ప్రభాతవార్త:*




రాయపర్తి మండలంలోని కొత్తూరు, బంధనపల్లి, ఏకే తండా, సూర్య తండా గ్రామపంచాయతీల పరిధిలో కొత్తూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం ఏకశిలా హాస్పిటల్స్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో ముఖ్యఅతిదిగా స్థానిక పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని రెడ్డి పాల్గొని, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందిస్తునన ఏకశిల హాస్పిటల్ యాజమాన్యానికి, వైద్య అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాకన కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్యా నాయక్, మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు ఊగ మునిత, గ్రామ పార్టీ అధ్యక్షులు కందికట్ల యాకయ్య, మండల ముఖ్య నాయకులు మాచర్ల ప్రభాకర్, కృష్ణారెడ్డి, గబ్బెట బాబు, గోవర్ధన్ రెడ్డి తదతరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుల పోస్టులను వెంటనే మంజూరు చేయాలి

**-టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి**

*హనుమకొండ ఎడ్యుకేషన్,ప్రభాతవార్త:*

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్(టీపీటీఎఫ్) జిల్లా కార్యాలయం ముందు ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు ముత్యాల రఘుపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిధిగా హాజరైన టీపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల్లో చేసిన ప్రకటన ప్రకారం ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుల పోస్టులను వెంటనే మంజూరు చేయాలని, ఉన్నత పాఠశాలలో మిగిలిపోయిన స్కూల్ అసిస్టెంట్ పోస్టులను తక్షణమే అర్హత గల సీనియర్ ఎస్జీటీలకు ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ, టీపీటీఎఫ్ సీనియర్ నాయకులు బిల్ల సుబ్బారావు, పిల్లల జయప్రకాష్, జిల్లా ఉపాధ్యక్షులు ఇప్పకాయల కుమారస్వామి, చంద్రగిరి లక్ష్మణ్, జిల్లా కార్యదర్శులు గొడిశాల రమేష్, పూదరి రమేష్ పాల్గొన్నారు.



## ఆన్‌లైన్‌లో బస్ పాస్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

రాష్ట్రంలోని అక్రిడేటెడ్ జర్నలిస్టుల రాయితీ బస్ పాసుల గడువును తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) పొడిగించింది. ప్రస్తుత బస్ పాస్‌ల గడువు ఈ నెల 30తో ముగుస్తోంది. తాజాగా సెప్టెంబర్ 30 వరకు మూడు నెలల పాటు జర్నలిస్టుల అక్రెడటేషన్ కార్డుల కాలపరిమితిని పొడిగిస్తూ తెలంగాణ సమాచార, పౌర సంబంధాల శాఖ ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు బస్ పాస్‌ల గడువును మూడు నెలల పాటు టీజీఎస్ ఆర్టీసీ పొడగించింది. అక్రిడేటెడ్ జర్నలిస్టుల రాయితీ బస్ పాసుల దరఖాస్తు స్వీకరణ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైంది. కాలపరిమితి పొడిగించిన ఈ బస్ పాస్‌లను గతంలో మాదిరిగానే దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుల్లో జర్నలిస్టుల వ్యక్తిగత వివరాలను నమోదు చేయడంతో పాటు ఫోటో, అక్రిడిటేషన్ కార్డులను విధిగా అప్‌లోడ్ చేయాలి.బస్ పాస్ కలెక్షన్ సెంటర్‌నూ ఎంపిక చేసు కోవాలి. ఈ దరఖాస్తులను సమాచార, పౌరసంబంధాల శాఖ ఆన్‌లైన్ లో ధృవీకరించిన తర్వాత జర్నలిస్టులకు బస్ పాసులను టీజీఎస్ ఆర్టీసీ జారీ చేస్తుంది.

# పాలకున్ని కాదు, నేను సేవకున్ని

## 124 చెరువుల మరమత్తుకు రూ. 51కోట్లు
## మోరంచ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు ప్రతిపాదన
## పాఠశాల మౌళిక సదుపాయాలకు రూ. 140 కోట్లు
## భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు

భూపాలపల్లి, జూన్25, ప్రభాతవార్త

నేను ఎంఎల్ఏ అయిన తర్వాత మారాడని కొంత మంది మాట్లాడుతున్నారు, అది సరికాదు, నేను పాలకున్ని కాదు, సేవకున్ని అని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం పట్టణంలోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో నియోజక వర్గంలో గండ్లు పడి తెగిన 124 చెరువులను రూ. 51 కోట్లతో మరమ్మతులు చేపించినట్లు, మోరంచ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, అనుమతులు రాగానే పనులను ప్రారంభించటం జరుగు తుందన్నారు. నియోజక వర్గంలోని పలు పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, మౌళిక సదుపాయాలు సౌకర్యాల కోసం రూ. 140 కోట్లను కేటాయించామని, భాగిర్తిపేట ఆర్చి నుండి కొడవటంచ రోడ్డుకు రూ.35 కోట్లతో త్వరలోనే రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించటం జరుగు తుందన్నారు. శాయంపేట, మొగుళ్లపల్లి మండలాలలకు రెండు అంబు లెన్స్ లను అందించామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ లో ఖాళీగా ఉన్న పోస్టు లను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవటం జరిగిందని అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వమని ఆగస్టు 15 లోపు నియోజక వర్గంలోని రైతులందరికిరూ. 2 లక్షల లోపు రుణాలను మాఫీ చేస్తామని, సకాలంలో పంటలు వేసుకొని ప్రభుత్వానికి రైతులు సహరించాలని అన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ నిర్మాణంకు రూ. 30 లక్షలను కేటాయిస్తామని, భూపాలపల్లి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరికి తెలంగాణ మంత్రి కొమటిరెడ్డితో ప్రతిపాదనలు పంపించామని, త్వరలో ఆ పనులను ప్రారంభిస్తామన్నారు. ఉద్యోగాలిప్పిస్తామని డబ్బులు వసూలు చేసిన బ్రోకర్లు వసూలు చేసిన డబ్బులను నెల రోజుల్లో తిరిగి చెల్లించాలని



లేని పక్షంలో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మొదటి దశలో ఇచ్చిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో ఎలిజిబిలిటి లేని వాళ్ల పేరును తొలగిస్తామని, తిరిగి అట్టి ఇళ్లను రికవరి చేస్తామని, వారం రోజుల్లో మరో 430 డబుల్ బెడ్ రూం ఇండ్లను నిరుపేదలకు ఇస్తామని, మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో నియోజక వర్గంలో ఇండస్ట్రీయల్ పార్క్‌ను 100 ఎకరా లను కేటాయిస్తామని వెల్లడించారు. నియోజక వర్గంలో ఉన్న యువతకు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం తీసుకువస్తామని, నియోజక వర్గంలో రూ. 160 కోట్లతో మెడికల్ కాలేజి నిర్మాణ పనులు పూర్తి దశలో ఉన్నా యన్నారు. నియోజక వర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు రూ. 43 కోట్ల పెండింగ్ బిల్లులను అందించామని, రూ. 5 కోట్లతో టేకుమట్ల, రాఘవరెడ్డి పేట బ్రిడ్జి పనులను వచ్చే నెల 10వ తేదీ కల్లా పూర్తవుతామని పేర్కొన్నారు. నియోజక వర్గంలోని ప్రతి గ్రామంకు సగటున రూ. 40 లక్షల వరకు వివిధ అభివృద్ధి పనులకు నిధులను కేటాయించటం జరిగిందని, రానున్న రోజులలో మరన్ని అభివృద్ధి పనులపై దృష్టి సారిస్తామని ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు వివరించారు. ఈ సమావేశంలో పీసీసీ సభ్యులు చల్లూరి మధు, నాయకులు అప్పం కిషన్, బాలగోని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సామాన్యుడికి న్యాయం జరిగేలా పోలీసింగ్ ఉండాలి

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో సామాన్యుడిని దృష్టిలో పెట్టుకొని వారికి భరోసా కలిగించే విధంగా పోలీసింగ్ ఉండాలని, ప్రజలకు మార్గదర్శకంగా ఉండాల్సిన పోలీసులు, అనైతిక చర్యలకు పాల్పడితే, క్రమశిక్షణ చర్యలతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని, జయశంకర్ భూపాల పల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. జిల్లా పోలీసు అధికా రులు శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పోలీసుస్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరమే పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీసు కార్యలయంలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఎస్పీ పాల్గొని, మాట్లాడారు. పెండింగ్‌లో ఉన్న కేసుల్లో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ను పెంపోందించి, కేసుల దర్యాప్తును పూర్తి చేయాలన్నారు. పోక్సో, ఎస్సీ, ఎస్టీ, తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసుల్లో విచారణను త్వరగా పూర్తిచేసి చార్జీషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసుకు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని, లక్ష్యం నిర్దేశించుకొని విధులు నిర్వహించాలన్నారు. చోరి కేసుల్లో అన్నికోణాల్లో విచారణ చేసి చోరీలకు పాల్పడిన వారిని గుర్తించి





సొత్తును రాబట్టాలన్నారు. ప్రతీ రోజు వాహనాల తనిఖీలు నిర్వహించాలని ఎస్పి గారు పేర్కొన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదు చేయాలని, జిల్లా పరిధిలో గంజాయి రవాణా దారులు, వినియోగదారులపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, చెడు పనులను ఎవరూ ప్రోత్స హించిన ఉపేక్షించేదిలేదని ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం సైబర్ క్రైమ్ డిఎస్పీ లు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, సుభాష్ బాబు, జిల్లా పరిధిలోని సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

# గుడుంబా కేంద్రాల వద్ద గుట్కా అమ్మకాలు ?

## ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా నష్టపోతున్న ప్రజలు
## నియంత్రణకు శ్రీకారం చుట్టిన వెంకటాపూర్ ఎస్సై
## గ్రామాల్లో యువతీ యువకులలో అవగాహన కల్పిస్తే బాగుంటుందంటున్న ఆయా గ్రామాల సమాజ హితులు

ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :

వెంకటాపూర్ మండలంలో గుడుంబా కేంద్రాల వద్దనే గుట్కాల విక్ర యాలు జోరుగా సాగుతున్నాయి. ఊరూర గుడుంబా ఉండటంతో అక్కడ గుడుంబా త్రాగడానికి వచ్చిన వారు గుట్కా తినే అలవాటు ఉన్నందున అదే చోట గుడుంబా అమ్మకందారులు గుట్కాలను కూడా అమ్ము తున్నారు. అలాగే బెల్ట్ షాపుల్లో కూడా అక్రమ మద్యం అమ్మకాలు, గుట్కాలు, తిను బండారాలు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. నిషేధిత గుట్కా విక్రయాలు చేయడం చట్టపరంగా నేరం అయినప్పటికీ గుట్టు చప్పుడు కాకుండా కిరాణం షాపు యజమానులు విచ్చల విడిగా గుట్కాలు అమ్మి లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. ప్రజల నిస్సహాయత, గుట్కాలకు అడిక్ట్ కావడం గుట్కా వ్యాపారులకు వరంగా మారింది. గుట్కా తినడం వలన క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధి బారిన పడుతున్నారు. గుట్కా విక్రయాలపై ఆయా షాపులపై దాడులు నిర్వహించి అమ్మకందారులపై ఎస్సై కేసులు పెట్టడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో యువ తను చైతన్యం చేసేందుకు తదుపరి ప్రణా ళిక రూపొందించి ఊరూర కార్య క్రమాలు చేపట్టే యోచ నలో ఎస్సై జక్కుల సతీష్ ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే రూ. 5 లకు దొరికే గుట్కాను రూ. 20 నుండి రూ. 30 వరకు అమ్ముతున్నారు. కొన్ని సందర్భాల్లో (కరోనా కాలంలో) ఒక్కొక్క గుట్కా రూ. 50 నుండి రూ. 100 వరకు అమ్మారు. గుట్కా తినడానికి అలవాటు పడిన ప్రజల నుండి దుకాణం యజమానులు తమ ఇష్టానుసారం గుట్కాకు ఒక్కంటికి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేయడంతో అనా రోగ్యంతో బాధపడటమే గాక ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ నేప థ్యంలో ములుగు జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ డా. శబరీష్ గుట్కా విక్రయాలపై ఉక్కుపాదం మోపారు. అందులో భాగంగానే పోలీసులు రెండు రోజుల నుండి కిరాణం షాపుల పై దాడులు నిర్వహిస్తున్నారు. అలాగే పోలీసులు, ఎక్సైజ్ పోలీసులు గుడుంబా కేంద్రాలను కూడా నిషేధించాలని, అక్కడ జరిగే గుడుంబా, గుట్కా అమ్మకాలపై సైతం దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.



# కలెక్టర్‌ను కలసిన వ్యవసాయ విస్తరణాధికారులు

భూపాలపల్లి, జూన్25, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన రాహుల్ శర్మను వ్యవసాయ విస్తరణ అధికారులు మర్యాద పూర్వకంగా కలిసారు. కలెక్టర్‌ను కలసి శాలువా కప్పి సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో సంఘం అధ్యక్షులు సునిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, గౌరవ అధ్యక్షులు పోలు ప్రవీణ్‌కుమార్, ఉపాధ్యక్షులు సుమలత, మనిషా, కోశాధి కారి నాగరాజు, సంయుక్త కార్యదర్శులు అరుణ్, ప్రణయ్, భరత్, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులకు కొత్త
# రేషన్‌కార్డులు అందజేయాలి

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్25,ప్రభాతవార్త



అర్హులైన నిరుపేదలందరికి తక్షణమే కొత్తరేషన్‌కార్డులు అందజేయాలని పివోడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు సామ పావయ్య, పివోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి రజితలు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం ఆవరణలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు నిరుపేదలకు అందలంటే వారికి రేషన్‌కార్డులు తప్పనిసరి అని అధికారులు అంటున్నారని కార్డులు లేని నిరు పేదలు ప్రభుత్వ పథకాలకు దూరమయ్యే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే వారికి కొత్తరేషన్ కార్డులు అందజేసి ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెలబోయిన కృష్ణ, గువ్వ శ్రీను, కందుకూరి శ్రీను, కళ్యాణ్, రాము, పట్టాభి, మల్లేశం, కళ్యాణి, కల్పన, మునిత, సరిత, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్‌లో పారదర్శకతను పాటించాలి

## -అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

రఘునాథపల్లి, జూన్ 25 ప్రభాతవార్త :

రైతులకు సంబంధించిన భూమి రిజిస్ట్రేషన్‌లో అధికారులు పార దర్శకతను పాటించాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అన్నారు. తహ సీల్దార్ కార్యా లయంను ఆయన మంగళవారం సందర్శించారు. ఈసంద ర్భంగా ఆయన రిజిస్ట్రేషన్‌కు వచ్చిన స్లాట్లను, రికార్డులను పరిశీ లించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతుల భూ సమస్యలు ఉంటే వెంటనే వాటిని పరిష్కరించాలని, ఏదైనే సమస్యఉంటే ఇరువర్గాల రైతుల రికార్డులను పరిశీలించి నిజాయితీ ఉన్న రైతుల పేరున పట్టాదారు పాస్‌బుక్కులు జారీచేయాలని అన్నారు. రైతులు స్లాట్ బుక్ చేసుకున్న వెంటనే రిజిస్ట్రేషన్ చేసి వారు ఇబ్బందులు పడకుండా చూడా లని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ యుగంధర్, ఆర్ఐ బలరాం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో 16,245 మంది స్త్రీలకు వైద్య పరీక్షలు

**రొమ్ముకు చెందిన మెమోగ్రఫీ 27 పరీక్షలు**

**ములుగు జిల్లాలో స్త్రీలకు ప్రత్యేక వైద్య సేవలు**

**ములుగు డిఎంఅండ్‌హెచ్‌ఒ డా. అల్లెం అప్పయ్య**

*ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :*



ములుగు జిల్లాలో స్త్రీలకు ప్రత్యేకంగా వైద్య సేవలందిస్తున్నామని ములుగు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. అల్లెం అప్పయ్య అన్నారు. జిల్లాలోని మంగళవారం ములుగు, వెంకటాపూర్, మంగపేట, రొయ్యూరు, నూగూరు, వెంకటాపురం లలో గత మార్చి 2023 సంవత్సరం నుండి నిర్వహిస్తున్న మహిళా ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డా. అప్పయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో స్త్రీలకు మెరుగైన వైద్య సేవలందిస్తున్నారని, ఈ వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆయన తెలిపారు. ములుగు జిల్లాలో ఇప్పటి వరకు 16,245 మంది స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించి 235 మంది స్త్రీలను జిల్లా ఆసుపత్రికి తదుపరి పరీక్షలు మరియు చికిత్సల కోసం పంపడం జరిగిందని అన్నారు. వీరిలో ఇప్పటి వరకు పది మందికి గర్భకోశ ఆపరేషన్ కూడా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే రొమ్ము కు సంబంధించిన మెమోగ్రఫీ 27 మందికి నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతి మంగళవారం స్త్రీ వైద్యులచే నిర్వహిస్తున్న ఈ సదవకాశాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల స్త్రీలందరి వినియోగించుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిందిగా ప్రజలకు డిఎం అండ్‌హెచ్‌ఓ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డా. రిషిత, డా. పార్వతి, స్టాఫ్ నర్స్ జ్యోతి, సూపర్‌వైజర్స్ శోభ, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## సేంద్రీయ ఎరువులను ఉపయోగించాలి

**- రైతులు అధిక దిగుబడులు సాధించాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ టౌన్, జూన్ 25 ప్రభాతవార్త :*



రైతులు పంటపొలాల్లో సేంద్రీయ ఎరువులను ఉపయోగించి అధిక దిగుబడులు సాధించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తెలిపారు. మంగళవారం జనగామ జిల్లాలోని వడ్లకొండ గ్రామంలో రోహిణి కార్తెలో నారుపోసి రైతులు నాట్లు వేస్తున్న సందర్భంగా వరినాట్లు వేస్తున్న రైతులతో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడి సంబంధిత వివరాలను వారినుంచి అడిగి తెలుసుకున్నారు. ఎన్ని ఎకరాల్లో పంటకు వరినాట్లు వేస్తున్నారు, ప్రతీరోజు ఎంతమంది నాట్లు వేస్తున్నారు, ఎంత కూలీ ఇస్తున్నారు అని కలెక్టర్ రైతులను అడుగగా మూడు ఎకరాల్లో పంటలకు వరినాట్లు వేస్తున్నామని, రోజుకు పదిమందితో కూలీ రూ.300చెల్లిస్తున్నట్లు రైతులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం గ్రామంలోని మారబోయిన బుచ్చిరాములు రైతు పొలంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా రైతులతోకలిసి వరినాట్లు వేశారు. ఈసందర్భంగా వారితో మమేకమై నాట్లువేస్తూ సేంద్రీయ ఎరువులను ఉపయోగించాలని, అలాగే సకాలంలో నాట్లువేసి అధిక దిగుబడులు సాధించాలని కోరారు. అనంతరం గ్రామంలోని ఆకుల భిక్షపతి రైతు పొలంలో వేసిన పచ్చిరొట్ట పంటను పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పచ్చిరొట్ట పంటను వేయడం వల్ల భూసారం పెరుగుతుందని, భూమిలో సేంద్రీయ పదార్థం పెరగడం వలన నీరు నిలుపుకునే సామర్థ్యం పెరుగుతుందని, అన్ని రకాల పోషకాలు భూమికి అందడం వలన అధిక దిగుబడులు రాబట్టవచ్చునని రైతులకు సూచించారు. ఈ విత్తనాలపై ప్రభుత్వం రాయితీని అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఏవో వినోద్ కుమార్, ఏఈఓలు, ఏఓలు పాల్గొన్నారు.




## స్వామి వారిని దర్శించుకున్న నూతన కలెక్టర్

*కాళేశ్వరం, జూన్ 25, ప్రభాతవార్త*




జయ శంకర్ భూపా లపల్లి జిల్లా మహాదేవపూర్ మం డలం కాళేశ్వరం భూపా లపల్లి జిల్లా కలెక్టర్ గా నూతనంగా ఇటీవలే బాధ్య థలు చేపట్టిన రాహు ల్ శర్మ మొదటిసారి కాళేశ్వరం విచ్చేసి దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని ంగళవారం రోజున దర్శించుకున్నారు వారికి ఆలయ అధికారులు అర్చకులు రాజగోపురం నుండి పూర్ణకుంభ స్వాగతం పలికారు అనంతరం స్వామివారిని మంగళవారం రోజున దర్శించు కున్నారు. వారికి ఆలయ అధికారులు అర్చకులు రాజగోపురం నుండి పూర్ణకుంభ స్వాగతం పలికారు అనంతరం స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన చేసి ఆలయ మర్యాదలతో అర్చకులు స్వామి వారి శేష వస్త్రములతో ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు వారి వెంట అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు ఆలయ కార్య నిర్వహణధికారి మారుతి వివిధ శాఖల అధికారులు కాళేశ్వరం ఎంపిటిసి మమత నాగరాజు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎట్టకేలకు అక్రమ దందాపై స్పందించిన అధికార యంత్రాంగం

**మొదటి పేజీ తరువాయి**

అనుమతి ఇచ్చినా ... ఇవ్వకపోయినా తూనికల కొలతల శాఖకు ఆన్‌లైన్‌లో వారు లైసెన్స్ కోసం ధరఖాస్తు చేసుకున్నందున తాము లైసెన్స్ ఇచ్చామని పౌర సరఫరాల శాఖ అధికిరాఇ అనుమతి ఉన్న వారికే తూనికల కొలతల శాఖ లైసెన్స్ ఇవ్వాలనే నిబంధన ఏమీ లేదని తూనికల శాఖ అధికారి ప్రభాతవార్తకు వివరణ ఇచ్చారు. అంటే వారు లైసెన్స్ ఇచ్చినందున ఆ మొబైల్ ట్యాంకర్లు వార్తా కథనంలో పేర్కొన్నట్లుసివిల్ సప్లై శాఖ అనుమతి లేకుండా అక్రమ వ్యాపారం చేస్తున్నది నిజమేనని తేటతెల్లమవుతుంది. వార్త కథనానికి స్పందించిన అధికారులు ఆయా బంకుల్లో తనిఖీలు చేసి ట్యాంకర్లు ఎక్కడున్నాయి అంటూ నామమాత్రపు ఆరా తీసి అలాంటివి చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు తప్పా ... ట్యాంకర్ తిరుగుతున్నాయా ..? అవి ఎవరికి చెందినవి ? నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం జరుగుతుందా .. లేదా ..? అనే అంశంపై సంబంధిత సమగ్ర విచారణకు ఆదేశించినట్లు వివరణలో పేర్కొనకపోవడం విడ్డూరంగా ఉందని పలువురు అంటున్నారు. తనిఖీలకు అధికారులు వస్తున్నది తెలిసి ఆయా బంకుల యజమానులు నిబంధనలకు విరుద్ధంగా నడిపే ట్యాంకర్లను వేరే ప్రాంతానికి తరలించి వారి ద్వారా ఎటువంటి అక్రమం జరగడం లేదని అధికారులు రిపోర్టు రాసుకుని వెళ్ళేలే చేయగలిగారు. అక్రమం బహిరంగంగా జరుగుతుందంటే పత్రికల్లో కథనాలు వెలువడుతుంటే దానిపై సమగ్ర విచారణకు ఆదేశించకుండా ఇకపై ఇటువంటి సమాచారం ఎవరికైనా తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలంటూ డీఎస్‌వో వారి మొబైల్ నెంబర్లను పత్రికల్లో ప్రచురణార్థం ఇచ్చారు. ఈ విషయంపై ఎవరైనా సమాచారం ఇస్తే అక్రమంగా ట్యాంకర్లు డిజీల్, పెట్రోల్ వెక్కిరించే వాళ్ళపై 1955 ఎసెన్షియల్ కమాడిటీస్ యాక్ట్ ప్రకారం 6ఏ నిబంధన కింద కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరించారు తప్ప ప్రస్తుతం జరిగిన అక్రమంపై విచారణకు ఆదేశించినట్లు ఆ వివరణ పత్రంలో పేర్కొనకపోవడంపై ప్రజల్లో చర్చ జరుగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా మొబైల్ ట్యాంకర్లతో అక్రమంగా డీజిల్, పెట్రోల్ వ్యాపారం చేస్తున్న కేటుగాళ్ళు అధికారుల రాకతో ఉరుకులు, పరుగులు పెట్టారు. మొబైల్ ట్యాంకర్లలో డీజిల్, పెట్రోల్ అక్రమ దందా వార్త కథనంతో ఆ మూడు బంకులపై అధికారులు తనిఖీ చేశారు గాని ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఏటూరునాగారం మండల కేంద్రంలో ఉన్న మూడు పెట్రోల్ బంకుల నుంచి మట్టి, గ్రావెల్, ఇసుక తవ్వకాలు జరిగే ప్రాంతాలకు ప్రతినిత్యం వేల లీటర్ల డీజిల్ ఈ మొబైల్ ట్యాంకర్ల ద్వారా అక్రమంగా తరలిస్తున్న విషయం జగమెరిగిన సత్యం. మైనింగ్ మాఫియా ముఠాకు కావాల్సిన డిజిల్‌పై వీళ్ళు డోర్ డెలివరీ చేస్తూ ప్రతి నెల కోట్లు గడిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. ఏటూరునాగారం, తాడ్వాయి ప్రధాన రహదారిపై ఉన్న పెట్రోల్‌బంకు నుంచి వాజేడు మండలం రామపురం, అయ్యవారంపేట గ్రామాల పరిధిలో మైనింగ్ చేస్తున్న ప్రాంతాలలో ఉన్న భారీ యంత్రాలకు వినియోగించిన డీజిల్ ఖర్చు సుమారు రూ.4 కోట్లు అని అంచనా. ఏటూరునాగారం - పూసూరు బ్రిడ్జి రహదారిపై ఉన్న పెట్రోల్ బంకు నుంచి వాజేడు మండలం ధర్మవరం, భీమవరం పరిసర ప్రాంతాల్లో మైనింగ్ చేస్తున్న భారీ యంత్రాలకు వినియోగించిన డిజిల్ ఖర్చు సుమారు రూ.2కోట్లు అని అంచనా, వెంకటాపురం మండలం కొండాపురం, బర్రెబొంద, సూరవేడు, రామంజపురం గ్రామాల పరిధిలో మైనింగ్ జరుగుతున్న భారీ యంత్రాలకు వినియోగించిన డీజిల్ ఖర్చు రూ.5కోట్లు అని పలువురు బడా రైతులకు, చిన్న చిన్న వ్యాపారస్తులకు ప్రతి నెల లక్షల రూపాయల డీజిల్, పెట్రోల్ ఈ మొబైల్ ట్యాంకర్ల ద్వారా అక్రమ అమ్మకాలు సాగిస్తూ సివిల్‌సప్లై అధికారులకే సవాళ్ళు విసురుతున్నారని పలువురు ఆశ్చర్యం వ్యక్తపరుస్తున్నారు.





ములుగు జిల్లా ఏజెన్సీ వెంకటాపురం (నూగూరు), వాజేడు, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం ప్రాంతాల్లో ఈ అక్రమ దందాను గత పదేండ్లుగా సాగిస్తున్నారంటే జిల్లా పౌరసరఫరాల అధికారుల అజమాయిషీనే అనే కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మొబైల్ ట్యాంకర్‌తో పెట్రోల్, డీజిల్ దందా జరుగుతోందని, పక్క మండలాల బంక్ యాజమాన్యులు చెవులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. బంకుకు ఎన్ని అనుమతులు పొందాలో అన్ని అనుమతులు మొబైల్ ట్యాంకర్‌కు ఉంటాయి. ముందుగా మొబైల్ ట్యాంకర్ కోసం కంపెనీ అనుమతి ఇవ్వాలి. ఆ బంక్‌లో మొబైల్ ట్యాంకర్ కోసం ర్యాంప్ కట్టాలి, మొబైల్ ట్యాంకర్ కోసం పెస్సో అనుమతికి బండి నెంబర్, బంక్ పేరుతో జిల్లా పౌరసరఫరాల అధికారి నిబంధనలతో కూడిన అనుమతి పత్రం జతపరచడం జరుగుతుంది. ఈ అనుమతులు పొందని మొబైల్ ట్యాంకర్‌తో డీజిల్, పెట్రోల్ సరఫరా చేస్తే ఆయా సంబంధిత బంక్ జీస్ చేసే నిబంధనలు ఉన్నట్లు సమాచారం.

**-మొబైల్ ట్యాంకర్ ద్వారా డీజిల్, పెట్రోల్ అమ్మకాలకు అనుమతులు లేవు**

**-రామ్‌పతి నాయక్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి**

ప్రభుత్వ అనుమతి లేకుండా మొబైల్ ట్యాంకర్ ద్వారా డీజిల్, పెట్రోల్ సరఫరా చేయడం చట్టరీత్య నేరం అంటూ జిల్లా పౌరసరఫరాల అధికారి తెలియజేశారు. సోమవారం తాము చేపట్టిన తనిఖీలలో మొబైల్ ట్యాంకర్ ద్వారా డీజిల్, పెట్రోల్ అమ్మకాలు సాగిస్తున్నట్లు తమ తనిఖీలలో వెల్లడి కాలేదని తెలియజేశారు. మొబైల్ ట్యాంకర్ ద్వారా ఈ వ్యాపారం చేసే వారిపై 1955 ఎసెన్షియల్ కొమిడేటిస్ యాక్ట్ 6-ఏ ప్రకారం కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

**-తూనికలు కొలతల అధికారి శ్రీలత వివరణ**

జిల్లా పౌరసరఫరాల అధికారులు అనుమతి ఇస్తేనే తూనికల కొలతల సర్టిఫికేట్ ఇవ్వాలని మా చట్టంలే లేదు. ములుగు జిల్లా, ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి పెట్రోల్‌బంక్‌లో మొబైల్ ట్యాంకర్ యజమాన్యులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవడం జరిగింది. దానికి అనుగుణంగా మొబైల్ ట్యాంకర్ గన్‌ను పరిశీలించి తూనిక కొలతల సర్టిఫికేట్ జారీ చేయబడింది. మొబైల్ ట్యాంకర్‌కు మీటర్ ఉంటుంది. ఆ గన్ సరిగ్గా పోస్తుందా .. లేదా ప్రతి సంవత్సరం పరిశీలించి తూనిక కొలతల అధికారులు సీల్ వేయడం జరుగుతుందని సమాచారం. తూనిక కొలతలు పరిశీలించని మొబైల్ ట్యాంకర్‌లు నిబంధనలు అతిక్రమించి కొలతల తేడాతో సరఫరా చేస్తే తప్పక చర్యలు ఉంటాయని వివరణ ఇచ్చారు. తూనికల కొలతల అధికారి ఫలానా బంకు వాళ్ల ఆన్‌లైన్ మొబైల్ ట్యాంకర్ కోసం ధరఖాస్తు చేశారని దానికి అనుగుణంగా తాము సర్టిఫికేట్ కూడా జారీ చేశామని స్పష్టంగా చెప్పారంటే ఆయా బంకు పరిధిలో మొబైల్ ట్యాంకర్ ఉన్నట్లే కదా డీఎస్‌వో మాత్రం మొబైల్ ట్యాంకర్లు ఉన్నట్లు తమ దృష్టికి రాలేదని చెప్పారు. తమ విచారణలో ఆయా బంకుల పరిధిలో మొబైల్ ట్యాంకర్ లేనేలేదని వివరణ ఇచ్చారు. ఇప్పటికైనా అక్రమ వ్యాపారాన్ని అధికారులు నిఘా పెట్టి సమగ్ర విచారణ జరిపితే అక్రమాన్ని ఖచ్చితంగా బయటపెట్టి అరికట్టవచ్చని పలువురు అంటున్నారు.



# పూర్వ ప్రాథమిక విద్యాకేంద్రాలుగా అంగన్‌వాడీల అభివృద్ధి

**-పిల్లల పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు**

**- రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ కార్యదర్శి వాకాటి కరుణ**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



పూర్వ ప్రాథమిక విద్యాకేంద్రాలుగా అంగన్‌వాడీలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధిపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులతో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సమావేశంలో జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పాల్గొన్నారు. ఈసందర్భంగా పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్‌వాడీ సెంటర్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను, జిల్లాస్థాయిలో చేపట్టాల్సి న చర్యలు, పిల్లల్లో పోషక లోపం నివారణకు తీసుకోవాల్సి న జాగ్రత్తలు, తదితర అంశాలను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమశాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యను అందించాలనే ఉద్దేశంతో అంగన్‌వాడీ పూర్వ ప్రాథమిక విద్యాకేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందన్నారు. గత ఐదునుంచి ఆరు సంవత్స రాలుగా పిల్లల సంక్షేమంకోసం కృషిచేసిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్‌వాడీ సెంటర్ల అభివృద్ధికి కార్యాచరణ పిల్లలకు నేర్పాల్సి న పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధికి తీసుకోవాల్సి న చర్యల ప్రణాళికను రూపొందించామన్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్నవయసులో పిల్లలకు నేర్పాల్సి న వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్దం చేశామని, అంగన్‌వాడీ సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సి న అంశాలను వివరిస్తూ అంగన్‌వాడీ టీచర్లకు ప్రత్యేక బుక్‌లెట్ రూపొందించామని, జూలై మొదటి వారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్‌వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్‌లకు ఆమె సూచించారు. ప్రతీ అంగన్‌వాడీ సెంటర్‌లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని, దీనిని రాష్ట్రస్థాయి నుంచి అందించడం జరుగుతుందని, అదేవిధంగా జిల్లాస్థాయిలో సంక్షేమశాఖ వద్ద అందుబాటుల ఉన్న నిధులతో ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్‌పెయింటింగ్స్ వేయించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో సివిల్ వర్క్స్ కోసం మంజూరు చేసిన నిధులను వినియోగించుకుంటూ ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో తాగునీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మతు, మొదలగు పనులు పూర్తి చేయాలన్నారు. జిల్లాస్థాయిలో జరుగుతున్న అంగన్‌వాడీ శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏకరూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జూలై నెలలో అంగన్‌వాడీ పూర్వ ప్రాథమిక విద్యాకేంద్రాలను ప్రారంభి ంచడం జరుగుతుందని, అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలన్నారు. చిన్న పిల్లల పోషకలోపాల నివారణకు కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ముందస్తుగా పోషక లోపం గల పిల్లలను అంగన్‌వాడీ టీచర్ల ద్వారా గుర్తించాలన్నారు. ప్రతీ గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్‌వాడీ టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదలను గమనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం పోషకాలు అందించాలన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఉన్న 1నుంచి 6సంవత్స రాల లోపు పిల్లలనుఅంగన్‌వాడీ కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్‌గా పౌష్ఠికాహారం అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, వయసుకు తగిన బరువు ఎత్తులేని పిల్లలను గుర్తించాలని, పిల్లల్లో ఉన్న ఎదుగుదల, మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. శారీరక, మానసిక వైకల్యం ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశం అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలలో మంజూరైన సివిల్‌పనులు, పెండింగ్ పనులు, ప్రతీ అంగన్‌వాడీ కేంద్రంలో తాగునీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మతు తదితర మౌలిక వసతుల కల్పనపై పూర్తి నివేదికను రెండురోజుల్లో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీడబ్ల్యుఓ జయంతి, సీడీపీఓలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ విద్యార్థులకు ఉచితశిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

*జనగామ టౌన్, జూన్ 25 ప్రభాతవార్త :*

న్యాయవాద పట్టా పొందిన ఎస్సీ విద్యార్థిని విద్యార్థులకు ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జనగామ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనగామ జిల్లాలో ఎస్సీ న్యాయవాద పట్టభద్రులు 2024-25 సంవత్సరానికి గాను జిల్లా ప్రభుత్వ న్యాయవాది వద్ద న్యాయవాద వృత్తిలో శిక్షణ పొందుటకు గాను కొత్తగా న్యాయవాద పట్టా పొందిన ఎస్సీ విద్యార్థిని విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థిని విద్యార్థుల తండ్రి సంవత్సర ఆదాయం రూ.2 లక్షలకు మించకుండా ఇంతకు ముందు శిక్షణ సదుపాయాలు పొందని వారు ఏ ఇతర పదవులు పొందని వారు మాత్రమే అర్హులు అన్నారు. ఈ శిక్షణకు ఉమ్మడి వరంగల్ జిల్లాకు 8 సీట్లు మాత్రమే కేటాయించినట్లు తెలిపారు. శిక్షణ పొందుటకు ఈనెల 6వ తేదీ నుంచి జూలై 6వ తేదీలోపు వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోగలరని పేర్కొన్నారు.

## పలువురి కుటుంబాలను పరామర్శించిన జడ్పీటీసీ గుడివంశీధర్‌రెడ్డి

*లింగాలఘణపురం, జూన్ 25 ప్రభాతవార్త :*

లింగాలఘణపురం మండలం చీటూరు గ్రామంలో జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి సందర్శించి నోముల ఐలయ్య అనారోగ్యంతో మరణించగా ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఇటీవలే అనారోగ్య కారణంతో మరణించిన కాసోజు సతీష్, పసుల వెంకటమ్మ కుటుంబాలను పరామర్శించారు. జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డితోపాటు పార్టీ మండల అధ్యక్షులు కొల్లురి నరసింహులు, యూత్‌రాష్ట్ర నాయకులు కీసర దిలీప్‌రెడ్డి, జిల్లా బీసీసెల్ చైర్మన్ లొక్కుట్ల ప్రవీన్, మాజీ సర్పంచ్ అయిల మల్లేశ్, మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు, గ్రామశాఖ అధ్యక్షులు నకీర్త మల్లయ్య, ఉపసర్పంచ్ బర్ల గణేష్, అబ్బాస్, ఎర్ర ఎల్లయ్య, ఎర్ర మల్లయ్య, ఎర్ర ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ విద్యార్థులదే

**-ప్రొ.పెదమల్ల శ్రీనివాసరావు**

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 25 ప్రభాతవార్త :*



కేయూలోని ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాలన, మానవ వనరుల విభాగం విద్యార్థులు పరిశోధకులు విభాగాధిపతి ప్రొ.పెదమల్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాలన విభాగాధిపతి ప్రొ.పెదమల్ల శ్రీనివాసరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ విద్యార్థులందరూ తమ విధిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడమే కాకుండా పచ్చదనం పరిశుభ్రత పాటిస్తూ చెట్లను పెంచడం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షిస్తూ సమాజ అభివృద్ధికి చేయూత అందించాలని తెలియచేశారు. ఈకార్యక్రమంలో విభాగం అధ్యాపకులు ప్రొ.తోపుచర్ల యాదగిరిరావు, డాక్టర్ ఆకుతోట శ్రీనివాసులు, డాక్టర్ చీకటి శ్రీను, డాక్టర్ఉమాశంకర్, డాక్టర్ మోహన్, పరిశోధక విద్యార్థులు, విభాగం విద్యార్థులు పాల్గొన్నారు.



జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో అష్టదళ పాదపద్మారాధన సేవ

*చిల్పూరు, జూన్ 25 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలకేంద్రంలో ప్రసిద్దిగాంచిన శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో మంగళవారం శ్రవణ నక్షత్రం సందర్భంగా శ్రీ స్వామివారి కళ్యాణం, హోమం, అష్టదళ పాదపద్మారాధన సేవ, బంగారు పద్మాలతో అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి ప్రత్యేక అలంకరణగా అరటిపండ్లతో అలంకరించారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు గాను భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదములు, అన్నప్రసాదము స్వీకరించారు. కాగా, స్వామివారి అలంకరణకు శ్రీపతిపల్లి వాస్తవ్యులైన మాలోతురాజు స్రవంతి అరటిపండ్లు, పూలదండలు అందచేశారు. అనంతరం జరిగిన అన్నప్రసాద వితరణను వరంగల్ కమిషనర్ ఆఫ్‌పోలీస్ అంబర్ కిషోర్ ఝూ నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, చైర్మన్ మామిడాల యాదవరెడ్డి, మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, అర్చకులు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, సౌమిత్రి రంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## డీసీపీని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు

*జనగామ టౌన్, జూన్ 25 ప్రభాతవార్త :*




భారతీయ జనతాపార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడరమేష్ ఆధ్వర్యంలో నూతనంగా విచ్చేసిన జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్‌ను మంగళవారం బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా డీసీపీ రాజమహేంద్రనాయక్‌ను శాలువాతో సత్కరించి స్వాగతం తెలియచేశారు. బీజేపీ డాక్టర్ సెల్ జిల్లా కన్వీనర్ పెద్ది శశిధర్‌గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దోజు జగదీష్, యువమోర్చ నాయకులు సాయినర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖర్గేను కలిసిన ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే శ్రీహరి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో అఖిల భారత కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. అనంతరం ఎంపీ కావ్య పార్లమెంట్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా ఖర్గే ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈసందర్భంగా కడియం కావ్యకు మల్లికార్జున ఖర్గే శుభాకాంక్షలు తెలియచేశారు.

# వానాకాలం రైతు బంధు విడుదల చేయాలి

*నర్సంపేట, జూన్ 25, ప్రభాతవార్త*



రైతులకు పెట్టుబడి సహాయంకు ఇచ్చే రైతు బంధు ఇప్పటివరకు ఇవ్వకుండా రైతులను కాంగ్రెస్ పార్టీ మోసం చేయాలని చూస్తుంది అని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ విమర్శించారు.వానాకాలం మొదలూ అయ్యి నెల రోజులు దాటింది.రైతులు విత్తనాలు ఎరువులు కొనలేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రెండు సార్లు రైతు బంధు ఇవ్వకుండా 5 ఎకరాలు ఉన్న రైతులను మోసం చేశారని అన్నారు.కాంగ్రెస్ పార్టీ 5 ఎకరాలు ఉన్న రైతుకు వానాకాలం మరియు ఎండాకాలం రెండు పంటలకు 75వేలు ఇవ్వకుండా మోసం చేశారని చెప్పారు.ఇంకా 5 ఎకరాల కంటే ఎక్కువగా ఉన్న రైతులకు రైతు బంధు ఇవ్వకుండా ఎన్ని రూపాయాలు మోసం చేశారో రైతులు గమనించాలని కోరారు.మరోసారి రైతులందరికీ మొత్తానికి రైతు బంధు ఇవ్వకుండా మోసం చేసే ప్రయత్నం చేస్తుంది అని చెప్పాడు.వెంటనే రైతులందరికీ రైతు బంధు విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహరాములు, క్లస్టర్ బాధ్యులు మోతే జైపాల్ రెడ్డి, మోతే పత్మనభా రెడ్డి, కొమండ్ల గోపాల్ రెడ్డి, కట్ల సుదర్శన్ రెడ్డి, కొడారి రవి, మోటూరు రవి, తాల్లపెల్లి రాంప్రసాద్, భూక్య వీరన్న, కడారి కమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ విజయవంతం చేయండి

*నర్సంపేట, జూన్ 25, ప్రభాతవార్త*



ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం(పిడిఎస్‌యు) మూడవ రాష్ట్ర మహాసభలను వరంగల్ నగరంలో 2022 నవంబర్ 4, 5, 6తేదీలలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.ఆనాటి నుండి నేటి వరకు విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ కోసం రాష్ట్ర జనరల్ కౌన్సిల్ 2024 జులై 6, 7తేదీల్లో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించుకోవాలని రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది.మంగళవారం నర్సంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిడిఎస్‌యు రాష్ట్ర జనరల్ కౌన్సిల్ కరపత్రాలను విద్యార్థులచే ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా పిడిఎస్‌యు నర్సంపేట డివిజన్ కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట చిహ్నమైన చేగువేరా భగత్ సింగ్ రాజు గురు సుకుదేవుల త్యాగాల వారసత్వాన్ని పునికి పుచ్చుకున్న సంస్థ పిడిఎస్‌యు తెలంగాణ వీర విప్లవ సాయుధ పోరాటం నక్సల్‌బరి,శ్రీకాకుళ, గోదావరిలో పోరాటాల వెల్లువ పిడిఎస్‌యు ఆవిర్భావానికి నాంది పలికింది.ప్రగతిశీల విద్యార్థి ఉద్యమ అమరులు జాజిరెడ్డి జంపాల చంద్రశేఖర్ చేరాలు శ్రీపాద శ్రీహరి కోలాశంకర్, రంగవల్లి స్నేహలత వంటి విద్యార్థి నాయకుల ప్రాణ త్యాగాలతో ఉద్యమాలే ఊపిరిగా నలుమూలల విస్తరించిన సంస్థ పిడిఎస్‌యు అన్నారు.ఈరోజు బహుళ జాతి సంస్థలకు బడాపెట్టుబడివదారులకు కార్పోరేట్లకు లాభాలుగా తెచ్చిపెట్టే రంగంగా తయారయిందని అన్నారు.విద్యార్థులు మేధావులు ఈ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌కి వందలాది విద్యార్థులకు ప్రతినిధులు హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్చు డివిజన్ నాయకలు అజిత్, శ్యామ్, కళ్యాణ్, శ్రావణ్, రవి, అనూష, రఘు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పెన్షన్ డబ్బులు రికవరీ చేయడంలో నర్సంపేట మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం

*నర్సంపేట, జూన్ 25, ప్రభాతవార్త*



నర్సంపేటలోని వివేకానంద కాలనీకి చెందిన మహిళ గత కొంతకాలంగా నకిలీ పెన్షన్ తీసుకుంటున్న సంగతి నిర్ధారణ అయిందని, 2023, 5వ నెలలో నకిలీ పెన్షన్ నిర్ధారణ అయినప్పటికీ, ఇప్పటివరకు మున్సిపల్ అధికారుల రికవరీ చేయడంలో వైఫల్యం చేందారని ఎంసిపిఐయు నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి ఆరోపించారు.ఈ సందర్భంగా మంగళవారం నర్సంపేటలో ఖానాపురం మండలం కార్యదర్శి కలకట్ల యాదగిరి, చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్‌లతో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నోటీసులతోనే సరిపెడుతూ కాలయాపన చేస్తున్నారని అన్నారు.తమ పార్టీ ఆధ్వర్యంలో ఆర్డిపె కింద మూడుసార్లు వివరణ కోరామని నోటీసులు పంపించామని చెప్తున్నారు.కానీ, సరైన సమాధానం ఇవ్వడం లేదు అన్నారు.జాప్యం ఎందుకు చేస్తున్నారో నర్సంపేట మున్సిపల్ అధికారులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కొంతమంది రాజకీయ నాయకుల అండదండలతో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా కళ్లు తెరిచి అక్రమంగా తీసుకున్న పెన్షన్ మొత్తాన్ని రికవరీ చేయాలని అన్నారు.లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.రికవరీ చేయని పక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.

## పలు గ్రామాల్లో ఉపాధిహామి గ్రామ సభలు

*చెన్నారావుపేట, జూన్ 25, ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం ఉపాధిహామి గ్రామ సభలు నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను చేపట్టిన ఉపాధిహామి పనులపై సమీక్ష కొనసాగించారు. గొల్లపల్లిలో జరిగిన గ్రామ సభలో ఉపాధిహామి కూలీలు, చేసిన పనుల వివరాలను వివరించారు. ఎన్ని పనులకు ఎంత మేరకు లక్ష్యాన్ని చేరుకున్నారు. అందుకు సంబందించిన వివరాలను వారు గ్రామ సభలో వివరించారు. అలాగే కాల్‌నాయక్‌తండా గ్రామంలో జరిగిన గ్రామ సభలో అందుకు సంబందించిన నివేదికను వివరించారు. ఎంపివో శ్రీధర్ రాజు, డిఆర్‌పి భరత్, ఉపాధిహామి ఈసీ కిషోర్, ఎస్ఆర్‌పి కొమురయ్య, పంచాయతీ కార్యదర్శులు గొడిశాల వికాస్‌గౌడ్, భరత్, టెక్నికల్ అసిస్టెంట్ సింగ్ సురేందర్, మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ పనులు ప్రారంభమైన పంట రుణాలు ఇవ్వకపోవడం అన్యాయం

-తక్షణమే రైతు భరోసా డబ్బులను రైతులకు ఇవ్వాలి

-కౌలు రైతులను గుర్తించి ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి

-ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

*నర్సంపేట, జూన్ 25, ప్రభాతవార్త*



ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభమై రైతాంగ విత్తనాలు నాటుతున్న ఇంతవరకు ప్రభుత్వం పంట రుణాలు ప్రారంభించకపోవడం రైతు భరోసా ఇవ్వకపోవడం అన్యాయమని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. మంగళవారం భారత రైతు సమాఖ్య వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించి రైతు సమస్యలతో కూడిన మెమోరాండాన్ని జిల్లా కలెక్టర్‌కి అందించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభమై నెల కావస్తున్నా ప్రభుత్వం సరైన సమగ్ర వ్యవసాయ ప్రణాళిక ప్రకటించకుండా కనీసం రైతులకు కావలసిన విత్తనాలు ఎరువులు పంట రుణాలు అందేవిధంగా చర్యలు చేపట్టకపోవడం సరైదని కాదన్నారు. పంట రుణాలకు రెండు లక్షల రుణమాఫీకి ముడిపెట్టి బ్యాంకర్లు రైతులకు కొత్త రుణాలు సైతం ఇవ్వడం లేదన్నారు. మరోవైపు స్టేట్ లెవల్ బ్యాంకర్స్ కమిటీ (ఎస్ఎల్బీసీ) సమావేశం జరిపి రుణాలు ఇస్తున్నట్లు ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఎక్కడ కూడా స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇచ్చిన దాఖలు లేవన్నారు. రాఊష ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా రెండు లక్షలు రైతు రైతు రుణమాఫీ చేస్తామని కౌలు రైతులను గుర్తించి రైతు భరోసా ప్రభుత్వ పథకాలు వర్తింపజేసి ఆదుకుంటామని గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చి నేటికి కౌలు రైతులను గుర్తించే ప్రక్రియ చేపట్టకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా రైతుల ప్రస్తుత పెట్టుబడి అవసరాలు దృష్టిలో పెట్టుకొని తక్షణమే ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా డబ్బులను రైతుల అకౌంట్లో జమ చేసి పంట రుణాల ప్రక్రియను వేగంగా చేపట్టాలని కౌలు రైతులను గుర్తించి గుర్తింపు కార్డులు పంట రునాలు రైతు భరోసా రైతుభీమా ఇతర ప్రభుత్వ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతులు పెద్ద ఎత్తున ఉద్యమిస్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు, రాష్ట్ర నాయకుడు నాగెల్లి కొమురయ్య, ఏఐసిటియు రాష్ట్ర నాయకుడు నర్ర ప్రతాప్, రైతు సంఘం జిల్లా కోశాధికారి సింగతి మల్లికార్జున్ జిల్లా ఉపాధ్యక్షుడు కేశెట్టి సదానందం, జిల్లా నాయకులు బుడిమె సురేందర్, గౌతమ్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్‌ను పరిశీలించిన ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెటింగ్ డిఈ

*నెక్కొండ, జూన్ 25, ప్రభాతవార్త*

నెక్కొండ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ను మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, కార్యదర్శి కృష్ణమీనన్‌తో కలిసి మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా మార్కెటింగ్ డిఈ ఎల్లేష్ పరిశీలించారు.మార్కెట్లో కనీస సౌకర్యాల కల్పన మరమత్తు పనులను పరిశీలించినట్లు వారు తెలిపారు.ప్రధాన రహదారి వెంట నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం ప్రధాన గేటు వద్ద మరమ్మత్తు పనులను చేపట్టాలని పరిశీలించినట్లు వారు తెలిపారు.మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో రైతులు ధాన్యాన్ని అరబెట్టడానికి నూతన ప్లాట్ఫారం ఏర్పాటు రైతుల విశ్రాంతి భవన నిర్మాణం మార్కెట్ యార్డు ప్రధాన కార్యాలయంలో ఆధునీకరణ పనులు గోదాం మరమ్మత్తులు చేట్టాలని డీఈ దృష్టికి తీసుకెళ్లినట్లు మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి తెలిపారు.



## మాదిగ దండోరా వారోత్సవాలను జయప్రదం చేయండి

చిట్యాల, జూన్ 25, ప్రభాతవార్త



మాదిగ దండోరా వారోత్సవాలను మాదిగలంతా అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జ్ రేణిగుంట్ల కొమురయ్య మాదిగ, జిల్లా ఉపాధ్యక్షుడు దెబ్బెట రవిలు పిలుపునిచ్చారు. ఈమేరకు వారోత్సవాలకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను వారు మండలకేంద్రంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..ఎస్సీల వర్గీకరణ కోసం గత 30ఏండ్లుగా మాదిగలంతా అలుపెరుగని పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ విషయంలో తీవ్ర జాప్యం చేస్తున్నాయని మండిపడ్డారు. జూలై 7న హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో ఉద్యమకారులను గుర్తించి సన్మానించే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, వారోత్సవాలకు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గిన్నారపు ఓదేలు, మండల ఉపాధ్యక్షుడు మొలుగూరి శైలేందర్, ప్రధాన కార్యదర్శి పుల్ల రమేష్, సారయ్య, మాస్ లక్ష్మయ్య, పుల్ల రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**-ఎమ్మెల్యే గండ్రకు వినతినందించిన యూనియన్ సభ్యులు**

భూపాలపల్లి రూరల్, జూన్ 25, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజూర్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం కేజీబీవి యూనియన్ సభ్యులు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కేజీబీవీ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ.. కనీస వేతనం, ఉద్యోగ భద్రత గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోవడం జరిగిందని, సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తున్నట్లు ఈసందర్భంగా హామీ ఇచ్చినట్లు కేజీబీవి యూనియన్ జిల్లా అధ్యక్షులు చల్ల సునీత తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శైలజ, మనోరమ, సునీత, కేజీబీవి స్పెషల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫకీర్‌గడ్డలో మహిళా హత్య..?

**-మహిళతో పాటు గొర్రె మృతి**

భూపాలపల్లి రూరల్, జూన్ 25, ప్రభాతవార్త



భూపాల పల్లి మున్సిపాలిటి పరిధిలోని ఫకీర్ గడ్డలో అనుమానస్పదంగా వివాహిత మృతి చెందిన సంఘటన ఫకీర్‌గడ్డలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మున్సిపల్ పరిధిలోని ఫకీర్‌గడ్డకు చెందిన ఇస్లావత్ సుమలత(28) మంగళవారం ఉదయం తమ ఇంట్లో పెంచుకునే గొర్రె పిల్లల ముతకని గొర్రెపిల్లతో ఇంటి నుండి బయటకు వెళ్లింది. ఇంతలోనే ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్టు సమీపంలో విగతా జీవిగా పడి ఉంది. సమాచారం తెలుసుకునన పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చూడగా మృతురాలితో పాటు ఒక గొర్రె మృతి చెంది ఉంది. దీంతో పోలీసులు చుట్టుపక్కల వారిని, మృతురాలి తల్లిదండ్రులను విచారించగా భర్తపై అనుమానం వ్యక్తం చేయడంతో భర్తను అదుపులోకి తీసుకొని విచారణ చేపడుతున్నారు. సంఘటన స్థలానికి భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి, చిట్యాల సిఐలు నరేష్ కుమార్, దగ్గు మల్లేష్ యాదవ్, భూపాలపల్లి ఎస్సై దాసరి సుధాకర్, క్లూస్ టీం సిఐ పరిశీలించి, మృతురాలి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నారు.

## అంబేద్కర్ భరోసా పథకాన్ని అమలు చేయాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:



కాంగ్రెస్ ప్రభుత్వం అంబేద్కర్ అభయహస్తం(భరోసా) పథకాన్ని వెంటనే అమలు చేసి ఎన్నికల్లో ఇచ్చిన హామిని నెలబెట్టుకోవాలని జరుగనున్న అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేకంగా దళితుల, సమగ్ర అభివృద్ధి రక్షణపై చర్చించాలని దళిజత బహుజన ఫ్రంట్(డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం హనుమకొండ అంబేద్కర్ విగ్రహ సెంటర్ డిబిఎఫ్ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సమయంలో చేవెళ్ళలో జరిగిన సభలో ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను అమలు చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామి ఇచ్చారని గుర్తు చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుతంం అమలు చేసిన దళితబంధు పథకం స్థానంలో కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ అభయ హస్తం పథకాన్ని 12లక్షలకు పెంచి అమలు చేస్తామన్న హామీ హామీగానే మగిలిపోయిందన్నారు. అంబేద్కర్ అభయ హస్తం పథకానికి వెంటనే మార్గదర్శకాలు రూపొందించి రాష్ట్రంలోని ప్రతి దళిత కుటుంబానికి ఎటువంటి షరతులు లేకుండా అమలు చేయాలని చుంచు రాజేందర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర నాయకురాలు బొర్ర సంపూర్ణ, జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, జిల్లా కార్యదర్శులు చుంచు నరేష్, మేకల అనిత, జిల్లా సహాయ కార్యదర్శి పోలెపాక మల్లేశం, న్యాయవాది కలకోటి మహేందర్, డిబిఎఫ్ జిల్లా నాయకులు అయిలయ్య, రాజు, సురేందర్, క్రాంతి, సామాజిక కార్యకర్త కేడల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళాభివృద్ధి శిశు సంక్షేమంపై దృష్టి సారించాలి

**-కమీషనర్, సెక్రటరీ వాకాటి కరుణ**

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



మహిళాభివృద్ధి శిశు సంక్షేమంపై దృష్టి సారించాలని రాష్ట్ర మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ కమీషనర్, సెక్రటరీ వాకాటి కరుణ అన్నారు. మంగళవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత జిల్లా సంక్షేమ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో కొత్త సిలబస్ ప్రవేశపెడుతున్నామని, అంగన్వాడీ కేంద్రంలోని పిల్లలకు యూనిఫాం అందజేస్తున్నట్లు తెలిపారు. ప్రతి అంగ్వాడీ కేంద్రం మోడల్ కేంద్రంగా ఉండేలా అన్ని వసతులు ఎప్పటికప్పుడు పరీక్షించాలని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చాలా మంది పిల్లలు లోపపోషణతో ఉన్నారని ఆయా జిల్లాల అంగన్వాడీ కేంద్రాల్లోని లబ్ధిపొందే పిల్లలకు ఎత్తు బరువు క్రమంగా నిర్వహించి లోపపోషన లేకుండా చూడాలని, వారికి పౌష్టికాహారం అందించాలని అన్నారు. చట్టబద్ధ దత్తతకు దరఖాస్తు చేసుకున్న వారి హోమ్ స్టడీ నివేదికలను త్వరితగతిన నిర్వహించి కేంద్రాల దత్తత వనరుల పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, జిల్లా సంక్షేమ అధికారి కే. మధురిమ, సూపరింటెండెంట్ లక్ష్మీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 28న హంటర్‌రోడ్డులోని ఆసుపత్రిని ప్రారంభించనున్న సీఎం

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:

ఈ నెల 28న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన హంటర్‌రోడ్డులోని 4 అంతస్తుల్లో అధునాతనంగా 300 పడకలతో జర్మన్ వైద్య బృందంతో ప్రారంభోత్సవానికి ముస్తాబైన మెడికవర్ ఆసుపత్రిని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.







జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## మృత కుటుంబానికి ఆర్థిక సహాయం

భూపాలపల్లి, జూన్25, ప్రభాతవార్త



ఇటీవల మరణించిన మున్సిపల్ శాఖలో పనిచేస్తున్న పంగ రమేష్ కుటుంబానికి తెలంగాణ గ్రామ రెవిన్యూ అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని భార్యకు రూ. 10 వేల నగదును అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు బండి శ్రీనివాస్, మాజీ వీఆర్‌ఓలు నారాయణ, తిరుపతిరెడ్డి, కల్‌రాం, శ్రీనివాస్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఆర్ కుటుంబానికి మాజీ ఎంఎల్ఏ గండ్ర పరామర్శ

భూపాలపల్లి, జూన్25, ప్రభాతవార్త



ఎన్ఎస్ఆర్ గ్రూప్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్‌రావు తండ్రి రామారావు ఇటీవల మరణించగా మంగళవారం భూపాలపల్లి మాజీ ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట నాయకులు కరుణాకర్‌రెడ్డి ఉన్నారు.

## ముగిసిన సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు

భూపాలపల్లి, జూన్25, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులు మంగళవారంతో ముగిసాయి. ఈనెల 23, 24, 25 తేదీలలో జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన శిక్షణ తరగతులు ముగిసినట్లు జిల్లా కార్యదర్శి బందు సాయిలు తెలిపారు. ఈ సమావేశాల్లో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. హామీలను అమలు చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో పోరాట ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు. ఈనెల 28న భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో సింగరేణికి ప్రవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టే ధర్నాను విజయవంతం చేయాలని సాయిలు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుదారి రమేష్, గడప శేఖర్, మేకల మహేందర్, నేటి నరేష్, గంపల గోవర్ధన్, రాజశేఖర్, దువ్వల భారతి, రజిత, సరోజన, సునిత తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో దుక్కిటెద్దు మృతి

**-రూ.80వేల ఆస్తి నష్టం**

చిట్యాల, జూన్ 25, ప్రభాతవార్త



మండలకేంద్ర శివారు వెంకట్రావుపల్లి(సి) గ్రామానికి చెందిన మద్దునూరి రాజ్‌కుమార్‌కు చెందిన దుక్కిటెద్దు విద్యుత్ ఘాతంతో మంగళవారం మృతి చెందింది. గ్రామ శివారులోని 11కేవి ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ఎద్దు మేత కోసం వెళ్లగా ఎర్త్‌వైర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు. ఎద్దు మృతితో తనకు రూ.80వేల ఆస్తి నష్టం జరిగినట్లు విలపిస్తూ చెప్పాడు. తనకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని బాధిత రైతు అధికారులను వేడుకుంటున్నాడు.

# ప్రభుత్వ పాఠశాల పనితీరుపై డిఈవో ఆకస్మిక తనిఖీ

బయ్యారం,జూన్25,ప్రభాతవార్త



మండలకేంద్రంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో సిబ్బంది పనితీరుపై జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. బయ్యారంలోని బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలు, వెంకట్రాంపురం ఉన్నత పాఠశాలను సందర్శించి 1నుండి 10వ తరగతి వరకు తెలుగు మీడియం పాఠ్యపుస్తకాలలోని ముందుమాట, విద్యార్థుల నూతన ప్రవేశం, పిల్లల వివరాలు, అడ్మిషన్ ఫామ్, బుక్స్, యూనిఫామ్, పాఠశాల శుభ్రత, సిబ్బంది హాజరు, పాఠశాలలో పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంఒ చంద్రశేఖర్ అజాద్, డిఎంఎల్‌టి రమేష్, మండల రిసోర్స్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక

కురవి,జూన్25,ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4వ తరగతి విద్యార్థుల ప్రవేశానికి మంగళవారం కురవి ఉన్నత పాఠశాల ప్రాంగాణంలో పోటీలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.డి వాహిద్ తెలిపారు. ఈ పోటీల్లో 30మంది విద్యార్థులు పాల్గొనగా అందులో చెగువేరా, అమృత, మంజుల, మేఘమాల, కార్తీక్, అశ్విత్, గాంధర్వికా ఈ ఎడుగురు జిల్లాస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 29న జిల్లాలో జరిగే పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్‌లు వీరభద్రం, ప్రేమ్‌కుమార్, కాశినాథ్, కమల్‌కిషోర్, సునిల్, జ్యోతి, భారతి తదితరులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ సామాజిక చైతన్య తరగతులు

మహబూబాబాద్,జూన్25,ప్రభాతవార్త



రాజ్యాంగ రక్షణ రిజర్వేషన్ల పరిరక్షణ కోసం దళితుల హక్కుల సాధన కోసం జూలై 21,22తేదీలలో కెవిపిఎస్ మహబూబాబాద్ జిల్లాస్థాయి సామాజిక చైతన్య శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మతోన్మాద బిజెపి 10ఏళ్ల పాలన దళితుల పాలిట శాపంగా మారిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా విక్రయిస్తున్నారని విమర్శించారు. కెవిపిఎస్ జిల్లాస్థాయి శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మందుల మహేందర్, ప్రశాంత్, నాగరాజు, మల్లేష్, ఎల్లయ్య, వెంకన్న, వెంకట్రాములు, ప్రసాద్, ఖాదర్‌బాబా, జాని తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్,జూన్25,ప్రభాతవార్త



జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు మంగళవారం గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించారు. మహబూబాబాద్ రూరల్ పోలీస్‌లు ఈ మేరకు మండలంలోని చంద్రుతండా, సికింద్రబాద్‌తండాలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 5లీటర్ల గుడుంబా, 500లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## సేవాలాల్‌సేన జిల్లా కన్వీనర్‌గా నందులాల్‌నాయక్

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్25,ప్రభాతవార్త



సేవాలాల్‌సేన మహబూబాబాద్ జిల్లా కన్వీనర్‌గా గుగులోతు నందులాల్‌నాయక్ మంగళవారం నియామకం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా సేవాలాల్‌సేన బలోపేతానికి కృషిచేస్తానన్నారు. ఈ అవకాశం రావడానికి సహకరించిన సేవాలాల్ సేన రాష్ట్ర కన్వీనర్ వెంకన్న నాయక్, సంజీవనాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ధరావత్ మోతిలాల్‌నాయక్, రాంబాబు, సురేష్, దిలీప్, సుమన్, బాలు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ ఇంటింటి నల్లా సర్వే త్వరగా పూర్తి చేయాలి

దుగ్గొండి, జూన్ 25, ప్రభాతవార్త



గ్రామాల్లో మిషన్‌భగీరథ ఇంటింటి నల్లా సర్వే త్వరగా పూర్తి చేయాలని ఎంపిడివో డాక్టర్ అరుందతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటికి ఇంకుడు గుంతలు సామాజిక మురికి గుంతలు చేయాలన్నారు. కేంద్ర సామాజిక తనిఖీ బృందం గ్రామాలకు వస్తారన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పనుల మస్టర్లను సరిచేసుకోవాలన్నారు. గ్రామాల్లో ఇంటి నల్లా పన్నులు వంద శాతం అయ్యేలా చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో ప్రతి రైతుకు మొక్కలను ఇచ్చే విధంగా చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై సిబ్బంది దృష్టిపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపివో శ్రీనివాస్, ఈసీ రాజు, పంచాయతీ కార్యదర్శులు వైనాల రాజు, పులి రఘుపతిగౌడ్, కొండాయిల్‌రెడ్డి, పంచగిరి శివకుమార్, సంతోష్, సతీష్‌కుమార్, అశోక్, శ్రీనివాస్, కోల కవిత, వాణి, స్రవంతి, సునిత, ఎస్‌కే. యాస్మిన్, ప్రవీణ్‌కుమార్, దిలీప్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాండవుల రమేష్‌కు ఆస్ట్రో ఎక్స్‌లెన్స్ అవార్డు ప్రధానం

దుగ్గొండి, జూన్ 25, ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన పాండవుల రమేష్‌కు వాస్తు, జ్యోతిష్య పండితులకు ప్రఖ్యాత ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్స్‌లెన్స్ అవార్డును ప్రధానం చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ వేద జ్యోతిష్య సమ్మేళనంలో రమేష్‌కు పురస్కారాన్ని అందుకున్నారు. ఇంటర్నేషనల్ వేధిక ఆస్ట్రాలజీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో న్యూడిల్లీలో జరిగిన వేధ జ్యోతిష్య సమ్మేళనంలో రమేష్‌కు ఇంటర్నేషనల్ వేధిక ఆస్ట్రాలజీ ఫెడరేషన్ లైఫ్ టైమ్ మెంబర్‌షిప్‌ను అందించారన్నారు. ఈ అవార్డు అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు బందువులు, స్నేహితులు అభినందన తెలిపారు.

మహబూబాబాద్ వార్త
మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## ఘనంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

మరిపెడ,జూన్25,ప్రభాతవార్త



కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, నాయకుల మద్య ఘనంగా జరిగాయి. బారీ కేక్ కట్ చేసి కేక్ తినిపించి బొకేలు, శాలువాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు ఎం.డి రియాజ్‌పాషా, గాడిపెల్లి శ్రీశైలం, వీరాంజి, అత్తర్‌పాషా, బొడ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా తరగతులకు విద్యార్థుల ఎంపిక

మరిపెడ,జూన్25,ప్రభాతవార్త



హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌కి 4వ తరగతి ప్రవేశం కొరకు మండలస్థాయిలో మండలంలోని హైస్కూల్లో మంగళవారం ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జెడ్పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు అనంతరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలకు మండలంలోని వివిధ పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు హాజరయ్యారు. వీరికి 9రకాల క్రీడా పోటీలు నిర్వహించి 20మంది బాలికలు, 20మంది బాలురను జిల్లాస్థాయికి ఎంపిక చేయడం జరిగింది. ఈ నెల 29న జిల్లాకేంద్రంలో జరిగే పోటీలు వీరు పాల్గొంటారన్నారు. ఫిజికల్ డైరెక్టర్ రాజకుమారి, సీనియర్ ఉపాధ్యాయులు రామ్మోహన్, జనార్ధనచారి, పీడిలు రమ, రాంబాబు, స్వప్న, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ విద్యాకమిటీ చైర్మన్‌కు మాతృవియోగం

కురవి,జూన్25,ప్రభాతవార్త

మండలకేంద్రానికి చెందిన మాజీ విద్యాకమిటీ చైర్మన్ మిర్యాల లక్ష్మయ్య మాతృమూర్తి మంగళవారం పరమపదించారు. ఈ మేరకు కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్, జిల్లా నాయకులు ఎర్ర నాగేశ్వర్‌రావులు ఆమె భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం లక్ష్మయ్యను ఓదార్చారు. వారి వెంట తుకారాంనాయక్, లక్ష్మణ్‌నాయక్, నాగరాజు, గణేష్, ధైద భద్రయ్య, విశ్వనాథం, వీరన్న, తరాల వీరన్న, యాకరాజు, వినోద్, కంచం నాగరాజు, ఇరుగు నాగన్న తదితరులు ఉన్నారు.



# రుణమాఫీ చేయడం హర్షనీయం

ఇనుగుర్తి, జూన్ 25, ప్రభాతవార్త

రైతులకు ఏకకాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేస్తామని రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయం హర్షనీయమని కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షులు కూరెల్లీ సతీష్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రేస్ ప్రభుత్వం ప్రకటించిన విదంగానే నేడు ఆగష్టు 15లోపు రైతులకు రుణమాఫీ చేయడాన్ని రైతులు మర్చిపోరన్నారు. గత ప్రభుత్వం ఆయాంలో నాలుగు రెవిన్యు గ్రామపంచాయతీలతో మండలాన్ని ఏర్పాటుచేసి, ఏలాంటి ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయకుండా వదిలేయడంతో అభివృద్దిలో వెనుకపడిందన్నారు. మండల సమస్యలను స్ధానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్, ఎంపి బలరాం నాయక్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళగా, మండల ప్రజలకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు కార్యాలయాలను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి, జిల్లా నాయకులు చిన్నాల కట్టయ్య, గుజ్జునారి బాబురావు, కొట్టం మహేందర్‌రెడ్డి, పరుపాటి రామన్నరెడ్డి, గంజి తిరుపతి రెడ్డి, టౌన్ యూత్ అధ్యక్షులు కొట్టం రామ్ పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## సిసి రొడ్డు పనులు ప్రారంభం : ఎంపిపి

నెల్లికుదురు, జూన్ 25, ప్రభాతవార్త



మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో సిసిరొడ్డు పనులను ప్రారంభించినట్లు ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ.... మేచరాజుపల్లి గ్రామంలోని కూరపాటి వెంకటయ్య ఇంటినుండి పల్లె రవి ఇంటి వరకు 90మీటర్ల పొడవు 16మీటర్ల వెడల్పుతో 15వ పైనాన్సు నిధుల నుండి రూ. 5లక్షల 70వేలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎచ్‌ఎం మంగతాయి, కార్యదర్శి సతీష్, నాయకులు కొత్తురు విజయకుమార్, పర్నే వెంకట్‌రెడ్డి, పెదగాని రవి, ఎస్ యాకయ్య, చిప్రబోయిన సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## కారు, అటో ఢీ వ్యక్తి మృతి

నెల్లికుదురు, జూన్ 25, ప్రభాతవార్త



మండలంలోని కాచికల్ శివారు ఆకేరువాగు బ్రిడ్జి పరసరాల్లో అప్పి అటోను కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి చెందినట్లు స్ధానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... తొర్రూరు మండలం చర్లపాలేం గ్రామానికి చెందిన హనుమాండ్ల సుధాకర్‌రెడ్డి (45) తొర్రూరు అమృత బ్రెడ్ కంపెణికి చెందిన బ్రెడ్‌ను తన స్వంత వాహానం అప్పి అటొలో నెల్లికుదురులోని వివిద షాపులకు వేసేందుకు వెళ్తున్న క్రమంలో, మండలంలోని తొర్రూరు నెల్లికుదురు రొడ్డుపై ఆకేరువాగు బ్రిడ్జి ముత్యాల ఇటుకబట్టి పరిసరాల్లోని రోడ్డుపై మంగళవారం ఉదయం తొర్రూరు నుండి నెల్లికుదురువైపు వస్తున్న అప్పి అటొను, తొర్రూరు నుండి వస్తున్న షిఫ్ట డిజైర్ కారు టిఎస్ 28టిబి1049 వెనుకనుండి వచ్చి డీకొట్టడంతో అటో బొల్తాపడి అక్కడిక్కడే మృతి చెందాడని మృతుని బార్య హనుమాండ్ల సరిత ఇచ్చిన పిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## పొంచి ఉన్న విద్యుత్ ప్రమాధం

### విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం, ఆందోళన చెందుతున్న రైతులు

ఇనుగుర్తి, జూన్ 25, ప్రభాతవార్త

వర్షాకాలం నేపద్యంలో చేతికందే ఎత్తులో వేలాడే విద్యుత్ తీగల గురించి విద్యుత్ అధికారులు పలు మార్లు చెప్పినా ఫలితం లేకుండా పోయిందా, ఈ వేలాడే తీగల మద్యే వ్యవసాయ పనులు నిర్వర్తించేకోవాల్సి రావడంతో బిక్కుబిక్కుమంటూ ప్రాణాల భయంతో ఆందోళన చెందుతున్న విషయం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే....మండలంలోని చిన్నముప్పారం గ్రామ శివారు పెద్దతండా గ్రామపంచాయతీకి చెందిన బానోతు అశోక్ చేనులో గత కొన్ని రోజులుగా విద్యుత్ తీగలు వేలాడుతూ ఉండగా, పలుమార్లు విద్యుత్ అధికారులకు తెలిపినా పట్టించుకునే వారే కరువయ్యారని, చేసేది ఏమి లేక చెలుక చేను మద్యలో కర్రతో తీగలను కొద్దిగా పైకెత్తి వ్యవసాయ పనులు చేసుకుంటున్నామని, ప్రాణాల మీదికి రాకముందే అధికారులు స్పందించి విద్యుత్ తీగలను సరిచేయాలని కోరుతున్నాడు.



## భౌతికాయానికి నివాళ్ళు

ఇనుగుర్తి, జూన్ 25, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన మాలమహానాడు సీనియర్ నాయకులు పప్పుల వీరమల్లు మృతి చెందగా, మృతుని భౌతికాయాన్ని మాలమహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నే బాబురావు, రాష్ట్ర నాయకులు రవి కుమార్, రామ్‌చందర్‌లు సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రాంమూర్తి, బేతుమల్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి పరిసరాలు అపరిశుభ్రం

చిన్నగూడూరు, జూన్25, ప్రభాతవార్త



మండలంలోని ఉగ్గంపల్లి ప్రాథమిక పాఠశాల వద్ద ఉన్న బోరింగ్ పరిసరాలు అపరిశుభ్రానికి నిలయంగా మారింది. పాటశాల పిల్లలు నిరంతరం మధ్యాహ్నా సమయంలో బోరింగ్ మీద ఆధారపడుతారు. అధికారుల అశ్రద్ధ వల్ల త్రాగునీటి పరసరాలు అపరిశుభ్రంగా మారాయని గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్రాగునీటి పరిసరాలను పరిశుభ్రం చేయాలని కోరుతున్నారు.

## యదేచ్ఛగా అక్రమ ఇసుక వ్యాపారం

చిన్నగూడూరు, జూన్ 25, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని ఆకేరువాగు పరిసర ప్రాంతంలో యదేచ్ఛగా అక్రమ ఇసుక రవాణ జరుగుతుంది. ప్రభుత్వ అనుమతి ఐదు ట్రాక్టర్లకు రెండు ట్రిప్పుల చొప్పున అనుమతి రాగా వీటిని ఆసరగా చేసుకొని అనేక ట్రాక్టర్లు అక్రమంగా ప్రభుత్వ అధికారుల కనుసన్నల్లోనే రవాణా జరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. రాత్రి సమయాల్లో యదేచ్ఛగా అక్రమ ఇసుక వ్యాపారం జరుగుతున్నా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ ఇసుక వ్యాపారాన్ని అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## పరీక్షల పేరుతో దోపిడి...!

### -ప్రతి ఎక్సరే స్కానింగ్‌కు డాక్టర్లకు పారితోషికం

### -అధికారుల నియంత్రణ కరువు

### -ఇష్టానుసారంగా దోపిడి

పరకాల- ప్రభాతవార్త

పరకాల పట్టణంలోని డయాగ్నోస్టిక్స్ సెంటర్లలో ఇస్టానుసారంగా దోపిడి చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. డయాగ్నోస్టిక్ సెంటర్ల ఎక్సరే తీసే డాక్టర్లకు రోగులను చేసే డాక్టర్లకు సత్సంబంధాలు ఉండటంతో పాటు వారు డయాగ్నోస్టిక్ డాక్టర్లు, రోగులను చూసే డాక్టర్లకు సంబంధం ఉండటంతో డాక్టర్లు ఏ డయాగ్నోస్టిక్ సెంటర్లు రాస్తే రోగులు అక్కడికి వెళ్లి ఎక్సరే స్కానింగ్ చేసుకుంటున్నారు. ప్రతి ఎక్సరే, స్కారింగ్‌కు డాక్టర్లకు ఎంతో కొంత పారితోషికం ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇష్టానుసారంగా డయాగ్నోస్టిక్ సెంటర్లలో దోపిడి చేస్తున్నారు. వందల కొద్ది స్కానింగ్‌లు చేస్తున్నారు. చిన్న నొప్పికి సైతం ఎక్సరేలు, స్కానింగ్ చేయడంతో రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోఇడి చేస్తున్న డాక్టర్లకు డయాగ్నోస్టిక్ యాజమాన్యాలకు సంబంధాలు ఉండటంతో డాక్టర్లు పంపిన చోటుకే రోగులు వెళ్లి స్కానింగ్ చేసుకోవాలి. ఒక్కొక్క స్కానింగ్‌కు డాక్టర్‌కు కొంత మేరకు డబ్బులు ముట్టచెపుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో డాక్టర్లందరూ తమకు అనుకూలమైన డయాగ్నోస్టిక్ సెంటర్లకే రోగులను పంపిస్తున్నారు. అయితే ప్రైవేటు నర్సింగ్ హోంలలో డాక్టర్లు, రోగులకు చిట్టి మీద రాసి ఫలానా స్కానింగ్ సెంటర్‌కు పోవాలని రాస్తుంటారు. దీంతో రోగులు గత్యంతరం లేక డయాగ్నోస్టిక్ సెంటర్లకు వెళ్లి స్కానింగ్‌లు చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అనుభవం లేనివారు ఎక్సరే చేస్తున్నట్లు తెలుస్తుంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రేడియాలజీ డాక్టర్లకే ఎక్సరే తీయాలి. రేడియాలజీ డాక్టర్లు లేకున్నా వారే ఎక్సరేలు తీస్తున్నారు. ఆర్థోపెడిక్ హాస్పిటల్‌లో అనుభం లేని వ్యక్తులు ఎక్సరేలు తీస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత అధికారులు పర్యవేక్షణ లోపంతోనే ఇష్టానుసారంగా రోగుల నుంచి దోచుకుంటున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా వైద్యాధికారులు, జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని డయాగ్నోస్టిక్ సెంటర్‌లో ఫీజులు నియంత్రించాలని, అవసరమున్న రోగులకే స్కానింగ్ అయ్యే విధంగా చొరవ చూపాలని పలువురు రోగులు కోరుతున్నారు.

## నివాళులు అర్పించిన దొమ్మాటి

పరకాల, జూన్ 25, ప్రభాతవార్త

పరకాల గౌడ సంఘం నాయకులు గుర్రం సదానందం తల్లి గుర్రం లక్ష్మి మృతిచెందగా మంగళవారం టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య ప్రార్ధివ దేశానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిరు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, సీనియర్ నాయకుడు పర్నెం తిరుపతిరెడ్డి, బొల్లె బిక్షపతి, మున్సిపల్ కౌన్సిలర్లు మడికొండ సంపత్‌కుమార్, ఒంటేరు సారయ్య, నల్లెల్ల జ్యోతి అనిల్, పసుల లావణ్య రమేష్, గౌడ సంఘం నాయకులు దొమ్మాటి సదానందంగౌడ్, బండి కుమార్‌గౌడ్, మార్క నారాయణగౌడ్, బండి సమ్మయ్యగౌడ్, డాక్టర్ మడికొండ శ్రీను, మెరుగు శ్రీశైలంగౌడ్, ఆముదాలపల్లి మల్లేష్‌గౌడ్, పుల్యాల గాంధీ, మరుపట్ల మహేష్, పోషణపల్లి నాగరాజు, దూలం వేణుగౌడ్, మార్క తిరుపతిగౌడ్, దండ్రే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యో పాపం కవిత

## ఊరుకాని ఊరులో మృతి
## గుండెపోటు నీ పాలిట శాపమయ్యే
## ఔరంగబాదులో మరణించిన మహిళ
## అడవిరంగాపురం లో తీవ్ర విషాదం
## సంతాపం వ్యక్తం చేసిన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు శాఖ మంత్రి డా.సీతక్క

*ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని అడవిరంగాపురం గ్రామానికి చెందిన దొంతరవేని కవిత (38) అనే మహిళా మహారాష్ట్ర లోని ఔరంగబాద్‌లో గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. రాష్ట్రం కాని రాష్ట్రంలో ఊరు కాని ఊరులో అనుకోని పరిస్థితిలో మృతి చెందారు. ఆమె ఆకస్మిక మృతితో తన స్వంత గ్రామం అడవిరంగాపురం లో తీవ్ర విషాదం అలుముకుంది. మృతురాలి భర్త దొంతరవేని కుమారస్వామి కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు అయినందున కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు రావడం జరిగింది. అయితే మృతురాలు కవిత మృత దేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి ఔరంగబాద్ నుండి అడవిరంగాపురం గ్రామానికి రావడానికి కనీసం రెండు రోజులు పడుతున్నందున వచ్చిన వారు విషాదవదనంతో తిరిగి వెళ్లిపోయారు. వివరాలలోకి వెళితే.., వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామప ంచాయతీ పరిధిలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కవిత, అడవిర ంగాపురం గ్రామానికి చెందిన దొంతరవేని కుమార స్వామితో వివాహం జరిగింది. ఎంతో అన్యోన్య దాంపత్యం ఫలితంగా జన్మించిన తన కూతురును ఉన్నత చదువులు చదివించాలనే లక్ష్యంగా ఉండేవారు. అందులో భాగంగానే కుమార్తెను అగ్రికల్చర్ డిప్లొమా చదివించాలని ఆశయంతో ఉండగా అమ్మాయికి మహారాష్ట్రలోని ఔరంగబాద్ లోని ఓ కాలేజీలో సీటు రాగా చదువుకుంటుంది. అయితే వేసవి సెలవుల్లో స్వగ్రామానికి వచ్చిన కుమార్తెను తిరిగి కాలేజీకి పంపించడానికి మూడు రోజుల క్రితం ఔరంగబాద్‌లోని కాలేజీకి వెళ్లారు. అమ్మాయిని కాలేజీలో చేర్పించి తిరుగు ప్రయాణంలో హోటల్ లో భోజనం చేసేందుకు వెళ్లి భోజనం చేస్తుండగా కవితకు సడెన్‌గా గుండెపోటు వచ్చి అక్కడికక్కడే మృతి చెందింది. భార్య మృతితో సడెన్‌గా షాక్ గురైన భర్త కుమార స్వామి స్థానికుల సహకారంతో సమీపంలోని ఆసుపత్రికి తీసుకెళ్లే సరికి వైద్యులు మృతి చెందిందని తెలిపారు. పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం చేసి శవాన్ని బంధువులకు అప్పగించారు. మృతురాలి భర్త, తల్లిదండ్రులు, సమీప బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. మృతురాలు కవిత పార్థివ దేహం బుధవారం ఉదయం అడవిరంగాపురం గ్రామానికి రానున్నట్లు, అదే రోజు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బంధువులు తెలిపారు.

సంతాపం వ్యక్తం చేసిన మంత్రి సీతక్క...

అడవిరంగాపురం గ్రామానికి చెందిన దొంతరవేని కవిత ఔరంగబాద్‌లో మృతి చెందిన విషయం తెలుసుకున్న పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ (సీతక్క) తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆమె మృతిపట్ల కుటుంబానికి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. కవిత మృతి చెందడం విషాదకరమైన సంఘటని, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# నేరాలు-దారుణాలు

## తుఫాన్ వాహనం దొంగిలించిన వ్యక్తి అరెస్టు

*జనగామ టౌన్, జూన్ 25 ప్రభాతవార్త :*



తుఫాన్ వాహనం దొంగిలించిన వ్యక్తిని అరెస్టుచేసి రిమాండ్‌కు పంపించినట్లు జనగామ పోలీసులు తెలిపారు. జనగామ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఈనెల 23వ తేదీ రాత్రి కళ్లెం గ్రామానికి చెందిన కొత్తపేట వెంకటేశం హైదరాబాద్ నుంచి వచ్చి తన తుఫాన్ వాహనంను ఇండియన్ ఆయిల్‌పెట్రోల్ బంక్ ఎదురుగా పార్కు చేయగా గుర్తుతెలియని దొంగలు వాహనం దొంగిలించినట్లు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కాగా, సీఐ రఘుపతిరెడ్డి కేసునమోదుచేసి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం ఉదయం పెంబర్తి వై జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా దొంగతనానికి గురైన తుఫాన్ వాహనంలో హైదరాబాద్‌లోని గండి మైసమ్మ ప్రాంతానికి చెందిన పెద్దాపురం సుధాకర్ వాహనం తీసుకుని వస్తూ పోలీసులను చూసి పారిపోతుండగా వాహనం పట్టుకుని నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించినట్లు తెలిపారు.

# బిల్లులు వచ్చేలా చూడమ్మా మొక్కులు సమర్పించుకుంటాం

## -సమ్మక్క సారలమ్మలకు జాతర పనులు చేసిన కాంట్రాక్టర్‌ల వేడుకోలు
## -అప్పు చేసి పప్పు కూడు తిన్నట్టుగా మేడారం జాతర పనులు
## -5 నెలలు గడుస్తున్నా గత్యంతరం లేకపయే

*మేడారం, ప్రభాతవార్త :*



ఇంకెన్నాళ్ళు మేడారం బిల్లుల కష్టాలు అని పలువురు కాంట్రాక్టర్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జాతర సమయంలో పనులు చేసిన కాంట్రాక్టర్‌లు అధికారులను ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. అధికారుల చేతివాటం జరుగుతుందా ? లేక ప్రభుత్వం ఆలస్యం చేస్తుందా ? అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. లక్షలాది రూపాయలను పనులకు పెట్టుబడి పెట్టామని ఇంకా రాలేదని ఆవేదన చెందుతున్నారు. 5 నెలలు దాటుతున్నా పైసా పైసా కూడ బెట్టి అప్పులు చేసి పనులను పెడితే అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. లబోధిభోమని గుండెలు బాదుకుంటున్నారు. ఆకలి నీళ్ళు మర్చిపోతిమి, ధూప కూడా కావడం లేదని ఒక్కొక్క కాంట్రాక్టర్ కన్నీటి పర్యంతం అవుతున్నారు. అన్ని శాఖల ద్వారాపనులు చేయగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేసిన పనుల బిల్లులు వెంటనే వచ్చాయి. మిగతా శాఖలు రోడ్ల పనులు ఆర్‌డబ్ల్యూఎస్ ద్వారా చేసిన బిల్లులు పైపులైన్ పనులు ఆర్‌అండ్‌బీ అదేవిధంగా జంగల్ కటింగ్ పనులు చేసినప్పటికీ బిల్లులు ఇదిగో అదిగో అనే చందంగా ఉన్నాయి. అప్పుల వాళ్ళు వచ్చి ఇండ్ల ముందట కూర్చుంటున్నారు. బిల్లులు రాకపోతే ప్రాణాలు పోయే విధంగా ఉన్నాయంటున్నారు. గత ప్రభుత్వం బిల్లులు ఇవ్వక గోల గోల చేసిందని, ఇప్పుడు కూడా ఇలానే అవుతుందని, అప్పులు ఇచ్చిన వాళ్ళు ఇండ్ల దగ్గరికి వస్తే వాళ్ళకు ముఖం చూపెట్టలక పట్టణాలకు పారిపోతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా బిల్లులు తొందరగా వచ్చే విధంగా ఎవరైనా చొరవ తీసుకుంటే బాగుంటుందని అంటున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ దేవతలు బిల్లులు వచ్చే విధంగా చేస్తే మొక్కులు చెల్లిస్తామని కాంట్రాక్టర్‌లు దేవతలను కోరుకుంటున్నారు.

# నల్ల బ్యాడ్జీలతో ఎమర్జెన్సీ రోజును వ్యతిరేకిస్తూ నిరసన

*భువనగిరి రూరల్,ప్రభాతవార్త:*



బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో జూన్ 25న ఎమర్జెన్సీ రోజుగా ప్రకటిస్తూ.. మంగళవారం పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆశయం భాస్కర్ మాట్లాడుతూ.. జూన్ 25 ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని ప్రజలకు తీవ్ర ఇబ్బందులకు గురి చేసే విధంగా ఎమర్జెన్సీ కర్ఫ్యూ విధించి ఎవరు వ్యతిరేకంగా మాట్లాడుతారో వారిని జైల్లో వేసి ఇబ్బందులకు గురి చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో కూడా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారని, ప్రతి కార్యకర్త ఎమర్జెన్సీ రోజుకి వ్యతిరేకంగా మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోతంశెట్టి రవీందర్, నర్ల నర్సింగరావు, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మాయా దశరథ, జిల్లా ప్రధాన కార్యదర్శులు యెన్నం శివకుమార్, ఉట్కూరి అశోక్, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, ఫకీరు రాజేందర్ రెడ్డి, పట్నం కపిల్‌పాల్గొన్నారు.

# గుట్కా దందా మానని సాంబశివ కిరాణం

## మొదటి పేజి తరువాయి

*ములుగు, జూన్ 25, ప్రభాతవార్త :*

ములుగు జిల్లా కేంద్రంలోని సాంబశివ కిరాణం యజమాని హోల్ సేల్ కిరాణం దుకాణం పేరున గుట్కా దందా చేస్తున్నాడు. గతంలో ఎన్నోమార్లు పోలీసులకు, ఎక్సైజ్ పోలీసులకు రెడ్ హ్యాండ్‌గా దొరికిన సాంబశివ కిరాణం యజమాని తీరు మార్చు కోవడం లేదు. ప్రాణాంతకమైన గుట్కా దందా చేయడంతో ప్రజల ప్రాణాలు పోతున్నాయి. పరోక్షంగా ప్రజలు క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధుల బారిన పడి చనిపోవడానికి కారణభూతమవుతున్నాడు. వివరాలలోకి వెళితే..., ములుగు జిల్లా కేంద్రంలోని ప్రముఖ కిరాణం షాపుగా చెప్పుకునే సాంబశివ కిరాణం గత కొన్నేళ్లుగా హోల్ సేల్ షాపు నిర్వహణ చేస్తున్నాడు. ఇదే హోల్ సేల్ షాపు ముసుగులో అక్రమ దందాకు పూనుకుంటూ కోట్లాది రూపాయలు అర్జిస్తున్నాడు. గుట్కా ప్రజల ప్రాణాలు తీస్తుందని తెలిసిన ఈ వ్యక్తి తన వైఖరిని మార్చుకోకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాడు. తన కిరాణం వ్యాపారం మొదలు పెట్టినప్పటి నుండి సదరు కిరాణం వ్యాపారి చేయని అక్రమ దందా లేదు కొద్ది రోజులు బెల్లం దందా చేసినట్లుగా ఆరోపణలు సైతం ఉన్నాయి. అయితే దానికంటే గుట్కాల్లో అధిక లాభాలు ఉండటంతో కిరాణంతో పాటు ఈ అక్రమ దందాను చేస్తున్నాడు. ములుగు జిల్లా కేంద్రంలో ఉన్న సాంబశివ కిరాణం జిల్లా కేంద్రంలో ఉండటంతో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట తదితర మండలాల నుండి కిరాణం షాపు యజమానులు సాంబశివ హోల్ సేల్ కిరాణంలో కిరాణం సామాను కొనుగోలు చేసి గ్రామాల్లో విక్రయాలు జరుపుతారు. అయితే అసలు విషయమేమిటంటే కిరాణం సామాను కంటే ప్రజల ప్రాణాలు తీసే గుట్కాలు ఈ షాపులో ఎల్ల వేళల్లో దొరుకుతాయి. కిరాణం షాపు సామానులు కొనుగోలు చేసిన చిరు కిరాణం వ్యాపారులు అదే సామానులో ఎవరికి కనపడకుండా గుట్కాలు తరలించుకుపోతారు. అయితే సాంబశివ కిరాణం షాపు యజమాని గుట్కా దందాలో పోలీసులకు, ఎక్సైజ్ పోలీసులకు ఎన్నోసార్లు దొరికిన సదరు షాపు యజమానిపై గతంలో ఎన్నో కేసులు నమోదయ్యాయి. గతంలో ఎక్సైజ్ పోలీసులు సైతం గుట్కాలు అమ్మరాదని ప్రముఖ కిరాణం షాపు యజమానులకు అవగాహన కార్యక్రమాలు సైతం చేపట్టారు. అయినప్పటికీ కొంత మంది తమ వైఖరిని మార్చుకోగా సాంబశివ కిరాణం యజమాని మాత్రం తన తీరు మార్చుకోవడం లేదు. అయితే సోమవారం రాత్రి





ములుగు ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పోలీసులు షాపును తనిఖీ చేయగా నాలుగు రకాల గుట్కాలు రూ. 1,78,250లు విలువ చేసేవి దొరికినట్లు పోలీసులు తెలిపారు.

తనిఖీల విషయాన్ని కిరాణాలకు ఫోన్ ద్వారా...

సాంబశివ కిరాణం షాపులో గుట్కాలు కొనుగోలు చేసే కిరాణం షాపు యజమానులకు ఆ షాపులో నుండి పోలీసులు చెక్ చేస్తున్నారని ఫోన్ సమాచారం ద్వారా అప్రమత్తం చేసినట్లు తెలుస్తుంది. దీనితో గ్రామాలలోని కిరాణం షాపు యజమానులు అప్రమత్తమై గుట్కాలను రహస్య ప్రాంతాలకు తరలించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ గుట్కా నియంత్రణపై దాడులు నిరంతం కొనసాగుతాయని తెలిపారు. ఎవరు అమ్మిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గుట్కాల అమ్మినా, కొనుగోలు చేసిన నేరమని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు.

# రైతు నేస్తం రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

*పరకాల, జూన్ 25, ప్రభాతవార్త*

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. పరకాల పట్టణంలోని రైతు వేదికలో మంగళవారం రైతు నేస్తం కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. రైతులతో వీడియో కాన్ఫరెన్స్ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్చువల్ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు సమన్వయంతో వ్యవసాయం తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి పొందేలా రైతులు నూతన విధానాలు అలవాటు చేసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులు ప్రతి మంగళ, శుక్రవారం రోజుల్లో నిష్ణాతులైన వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులను సంప్రదించి తమ సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని తెలిపారు. పెట్టుబడులు



తగినంచుకోవడం, నూతన వంగడాల తయారీ, అధిక దిగుబడులను సాధించేందుకు పాటించాల్సిన పద్దతులపై సవివరంగా రైతులకు శాస్త్రవేత్తలు వివరిస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి రైతు ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మండల అధికారి శ్రీనివాస్, ఎంపిడివో అంజనేయులు, పంచాయతీరాజ్, వ్యవసాయ శాఖ అధికారులు, పిఎసిఎస్ చైర్మన్లు, రైతులు పాల్గొన్నారు.

# చిన్న కాళేశ్వరం పంప్ హౌజ్ మరమ్మత్తు పనులను పూర్తి చేయాలి

**-ఇరిగేషన్ అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

*కాటారం/కాళేశ్వరం, జూన్ 25, ప్రభాతవార్త*

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మహాదేవపూర్, కాటారం మండలాలలో మంగళవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. మొదటగా కాళేశ్వరం ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించి శేష వస్త్రాలతో సన్మానించారు. అనంతరం గోదావరి, తెలంగాణ – మహారాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న వంతెనను పరిశీలించారు. బీరసాగర వద్ద జరుగుతున్న చిన్న కాళేశ్వరం పంప్ హౌజ్ మరమ్మతు పనులను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మూడు పంప్ హౌజ్ లు ఏర్పాటు చేయాల్సి ఉండగా రెండు పూర్తి అయ్యాయని, ఒకటి వచ్చే నెలలో పూర్తి అయ్యాయని, ఒకటి వచ్చే నెలలో పూర్తి చేయాలని ఆదేశించారు. మరమ్మత్తు పనులతో పాటు ప్రత్యామ్నయంగా విద్యుత్ సరఫరా పునరుద్దరణ పనులు చేపట్టాలని సూచించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా ఎర్ర చెరువు, మందిరం చెరువు, కొత్త చెరువు పరిధిలోని దాదాపు 10 వేల అదనపు ఆయకట్టుకు సాగు నీరు అందించనున్నట్లు తెలిపారు. ఎర్ర చెరువు, మందిరం చెరువులను పరిశీలించి చెరువు అభివృద్ధి పనులు పురోగతిని తెలుసుకున్నారు. కాటారం మండలం గారేపల్లి వద్ద కాళేశ్వరం రెండో దశ ఎత్తిపోతల పథకం పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పరిశీలించారు. చిన్న కాళేశ్వరం పంప్ హౌస్ ద్వారా మహాదేవపూర్, కాటారం మహాముత్తారం, పలిమెల మండలాలల దాదాపు 45 వేలా ఎకరాలకు



అదనంగా సాగునీరు అందించేందుకు అవకాశం ఉన్నట్లు చెప్పారు. గారేపల్లి పంప్ హౌస్ 2 నుండి 13 చెరువులకు నీటిని అందించనున్నట్లు తెలిపారు. ఈ సంవత్సరం పంటలకు సాగు నీరు అందించాలన్న ప్రభుత్వ లక్ష్యం మేరకు పనులు జరుగుతున్నాయని తెలిపారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా దాదాపు 63 గ్రామాల రైతుల పంట పొలాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ, అవసరమైన నిధులు కొరకు ప్రతిపాదనలు అందచేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నీళ్ల వస్తే రైతులు సాగు చేయడానికి ధైర్యం వస్తుందని జాప్యానికి తావు లేకుండా నిరంతరాయంగా పనులు జరగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఇరిగేషన్ ఈఈలు యాదగిరి, తిరుపతిరవు, మహాదేవపూర్ డిప్యూటీ తహసీల్దార్ కృష్ణ, కాటారం తహసీల్దార్ నాగరాజు, ఇరిగేషన్ ఏఈ విజయ్ కుమార్, మెగా ప్రాజెక్టు సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-వీడియోకాన్ఫరెన్స్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని వ్యవసాయ, హ్యాండ్లూమ్స్ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం జిల్లాలోని గానుగుపహాడ్ గ్రామంలోని రైతువేదికలో రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, హ్యాండ్లూమ్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్ని జిల్లాల వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుభరోసా పథకం అమలుకోసం అన్ని జిల్లాల రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి రైతుల అభిప్రాయాల సేకరణలో భాగంగా రైతు కాకర్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పదిఎకరాల భూమి ఉన్న రైతులకు ఈ రైతుభరోసా పథకాన్ని అందించాలని, నిజమైన రైతులు ఈ పథకం అందేలా చూడాలన్నారు. పేద రైతులకు వ్యవసాయంపై మాత్రమే ఆధారపడే అర్హులైన లబ్ధిదారులకు ఈ పథకం అమలు చేకూర్చాలని కోరారు. అలాగే రైతు రుణమాఫీకింద కౌలు రైతులకు ఆంక్షలు లేకుండా ఈపథకాన్ని అందించాలని, క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి రైతులకు ఆరోగ్యకార్డులు ఇవ్వాలని రైతు మంత్రికి విజ్ఞప్తిచేశారు. అదేవిధంగా జిల్లాలోని మూడు రైతువేదికలలో పాల్గొన్న రైఉలనుంచి అభి ప్రాయాలను రాత పూర్వకంగా సేకరించి



ప్రభుత్వానికి నివేదిక అందచేయా లని మంత్రి జిల్లా వ్యవసాయాధికారులకు సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో ఏర్పాటైన సబ్ కమిటీ రాష్ట్ర రైతాంగ అభిప్రాయాల మేరకే ఈ పథకం అమలుపై నిర్ణయం తీసుకుంటుందని భరోసా కల్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అక్కడ ఉన్న రైతుల సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వర్షాకాలం నేపథ్యంలో వేసే పంట గురించి తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో డీఏవో వినోద్‌కుమార్, ఏఈఓలు, ఏఓలు పాల్గొన్నారు.

# రైతులతో కలిసి వరినాట్లు నాటిన జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా రైతులతో కలిసి వరినాట్లు నాటి వారితో ఆనందం పంచుకున్న సంఘటన జనగామ జిల్లా వడ్లకొండ గ్రామంలో నెలకొంది. మంగళవారం జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా జిల్లాలోని వడ్లకొండ గ్రామాన్ని సందర్శించారు. ఈసందర్భంగా రైతు మారబోయిన బుచ్చిరాములు పొలంలో నాట్లు వేస్తుండగా వారితో మమేకమై జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వరినాట్లు వేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేంద్రీయ ఎరువులను ఉపయోగించాలని, అలాగే సకాలంలో నాట్లువేసి అధికంగా మంచి దిగుబడులు సాధించాలని కోరారు.



# ఎంపిగా ప్రమాణస్వీకారం చేసిన బలరాంనాయక్

*మహబూబాబాద్, ప్రభాతవార్త*



ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపిగా పోరిక బలరాం నాయక్ భారీ విజయం నమోదు చేసుకున్న విషయం విదితమే. ఈ మేరకు మంగళవారం దేశ రాజదాని ఢిల్లీ లోక్‌సభలో ఎంపిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సంద ర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి

**-జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి**

*కురవి, ప్రభాతవార్త*



విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించనప్పుడే ఆరోగ్యంగా ఉంటారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా వంటగదిని, ఆహారాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యతో కూడిన భోజనాన్ని అందించాలన్నారు. విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదు పాయాలు కల్పించాలన్నారు. విద్యార్థినిలు వ్యక్తిగత పరిశుభ్రత తప్పని సరిగా పాటించాలని తద్వారా అనారోగ్యం బారిన పడకుండా ఆరోగ్యంగా ఉండ వచ్చున్నారు. ఆమె వెంట డిప్యూటి డియంహెచ్‌వో అంబరీష, మండల వైద్యా ధికారి విరాజిత, సిహెచ్‌వో కృష్ణార్జున, శ్రీనివాస్, గౌస్, ఏఎన్ఎం తదితరులు ఉన్నారు.

# వృద్దాశ్రమం ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



జిల్లాలో వృద్దాశ్రమం ఏర్పాటుకు ప్రతిపాదనలు అందజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం హైదాబాద్ నుండి మహిళా, శిశు సంక్షేమ, వయోవృద్దుల, దివ్యాంగుల సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ అంగన్వాడీలు బలోపేతం, దివ్యాన్గుల, వృద్దులు, ట్రాన్స్ జండర్ల నమోదు తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఐడిఓసి కార్యాలయం నుండి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో వయోవృద్దుల సంక్షేమం కోసం జిల్లాలో వృద్దాశ్రమం ఏర్పాటుకు ప్రతిపాదనలు అందచేయాలని సంక్షేమ శాఖ అధికారిని ఆదేశించారు. వృద్దాశ్రమాలు అందుబటులో లేని జిల్లాలో వృద్దాశ్రమ భవన నిర్మా ణానికి భూమిని గుర్తించాలని ప్రభ్వు మార్గదర్శకాల మేరకు ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, మహిళా శిశు వయోవృద్దుల సంక్షేమ శాఖ అధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 28న హంటర్‌రోడ్డులోని ఆసుపత్రిని ప్రారంభించనున్న సీఎం

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

ఈ నెల 28న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన హంటర్ రోడ్డులోని 4 అంతస్తుల్లో అధునాతనంగా 300 పడకలతో జర్మన్ వైద్య బృందంతో ప్రారంభోత్సవానికి ముస్తాబైన మెడికవర్ ఆసుపత్రిని సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.